సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 05 డిసెంబర్ 2024 : పేజీలు 8

## కడప జిల్లాలో 829 మంది టీచర్లకు షోకాస్ నోటీసులు రద్దు



కడప మేజర్‌న్యూస్ : ఆపార్ నమోదులో నిర్లక్ష్యంగా వున్నారని కడప జిల్లాలో 829 మంది ప్రధానో పాధ్యాయులకు కడప జిల్ల డీఈవో ఇవ్వదలచుకున్న సోకస్ నోటీసులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి చొరవతో ఆపివేయడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి విష యాన్ని తెలపడం జరిగింది. నోటీసులు ఇవ్వడానికి లేదని మంత్రి ఖరాఖండిగా చెప్పడం జరిగింది. అనంతరం కమిషనర్ విజయ రామరాజుతో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడ్డం జరిగింది. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి స్వయంగా కడపలోని డీఈవోతో చర్చిస్తూ నోటీసులుఇవ్వవద్దని ,ఏదయినా ఉంటే నమోదులో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని రాంగోపాల్ రెడ్డి డిఇఓకి చెప్పడం జరిగింది. మంత్రి సూచన ల మేరకు నోటీసులు ఇవ్వడం ఆపివేయాలని డీఇఓకి ఎమ్మెల్సీ చెప్పగా,ఆమె అంగీకరించారు. వాటిని రద్దు చేస్తున్నట్లు డిఇఓ తెలిపారు. ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవద్దని, విద్యాశాఖ అధికారులకు సహకరించా రామగోపాల రెడ్డి ఉపాధ్యాయులను కోరారు .



# పల్లె పండుగ ...ప్రగతి మెండుగా



**పనుల 'పండుగ'- గ్రామాలలో రోడ్లు నిండుగా ...జిల్లాలో సిసి, బీటి రోడ్లతో గ్రామాలకు నూతన శోభ**
**రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లతో... 30 వేల అభివృద్ధి పనులతో పల్లెలకు మహర్దశ**
**అన్నమయ్య జిల్లాలో రూ 62 కోట్లతో... 1,33,967 మీటర్ల మేర సిసి, బీటీ రోడ్ల నిర్మాణం నిమిత్తం 803 పనులు మంజూరు**
**జిల్లాలో ఇప్పటికే 718 పనులు ప్రారంభం... 289 పనులలో 38,370 మీటర్ల పొడవుతో పూర్తయిన సిసి, బీటి రోడ్లు**
**కూటమి ప్రభుత్వం రాకతో.. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం**













అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్... 'పల్లె పండుగ' పేరుతో అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా పల్లెలలో పనుల 'పండుగ' సందడి ప్రారంభమైంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి సంక్రాంతికి ముందే పల్లెల్లో అసలైన పండుగ వాతావరణం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. గ్రామాల అభివృద్ధికి ఒక కీలక ముందడుగు వేసింది మన చంద్రబాబు ప్రభుత్వం. విజనరీ ఉన్న సమర్థుడైన నాయకుని పరిపాలనలో... అభివృద్ధిలో వస్తున్న మార్పుపై అన్నమయ్య జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఆగస్టు 23న గ్రామసభల్లో తీర్మానాలు**

ఈ ఏడాది ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13వేల 326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలను ప్రభుత్వం నిర్వహించింది. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఈ మేరకు అన్నమయ్య జిల్లాలోని 501 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఆయా పంచాయతీల్లో తీర్మానాలు చేసి తీసుకున్న నిర్ణయాల మేరకు పల్లెసీమల్లో సిమెంటు రహదారులు, బిటి రహదారులు, ప్రహరీలు, గోకులాలు, పారిశుద్ధ పనులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఈ పనులకు ప్రభుత్వం నుంచి పరిపాలనపరమైన అనుమతి, సాంకేతిక ఆమోదం లభించింది. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలు అమలుచేయడానికి అన్ని శాఖలను జిల్లా యంత్రాంగం ద్వారా సమన్వయం చేస్తున్నారు. ఈ 4లో

## 30టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం?

**కృష్ణపట్నంకు అక్రమంగా తరలిస్తుండగా పట్టివేత**
**జిల్లా పరిధిలో యధేచ్ఛగా అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు**
**కూటమి నాయకుల అండతో మైదుకూరు నుంచి కృష్ణపట్నం పోర్ట్‌కి**



వార్త 5లో

### రాయచోటిలో దారుణం

## ఉపాధ్యాయుడు మృతి



**చూస్తూ పట్టించుకోని సహచర ఉపాధ్యాయులు**
**ఉపాధ్యాయుడిని చితకబాదిన విద్యార్థులు**



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటిలో దారుణం చోటుచేసుకుంది. విద్యార్థుల దాడిలో ఉపాధ్యాయుడు మృతి చెందడం పలువురిని కలచివేస్తుంది. విద్యార్థులు ఉపాధ్యాయుడిని చితక బాదడంతో గుండెనొప్పికి గురై మృతి చెందిన సంఘటన బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలో నివాసముంటున్న ఏజాజ్ కొత్తపల్లిలోని ఉర్దూ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు తరగతి గదిలోనే ఫిజిక్స్ ఉపాధ్యాయుడు యజాజ్‌పై మూకుమ్మడిగా దాడి చేయడంతో ఉపాధ్యాయుడు కుప్పకూలి పోయాడు. ఈ సంఘటన చూసి కూడా సహచర ఉపాధ్యాయులు నిమ్మకుండిపోయారు. అనంతరం పాఠశాల బయట ఉన్న వ్యక్తులు ఉపాధ్యా యు డిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విద్యార్థులు కొట్టడం వల్లే ఉపా ధ్యాయుడు మృతి 4లో

# కడప స్టీల్ ప్లాంట్ పై మోడీ ప్రభుత్వం మోసం చేస్తుంది

## తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: లోక్‌సభలో ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి కడప స్టీల్ ప్లాంట్ అంశం ప్రస్తుతం తమ ముందు లేదనీ చెప్పడం దురదృష్టకర మని మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి అన్నారు. రాయలసీమలో ముఖ్యంగా కడప జిల్లాలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విభజన చట్టంలో 13వ షెడ్యూల్లో కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని పేర్కొనడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నేటికీ జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించబడి ఉండేదన్నారు .అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఉక్కు కర్మాగార నిర్మాణానికి కావాల్సిన భూమి, నీరు ,విద్యుత్ శక్తి, రవాణా సౌకర్యాలు ముడి సరుకు ,సున్నపురాయి, డొలమైట్ అన్నీ ఉన్నప్పటికీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలో టిడిపి వైకాపా పార్టీలకు చిత్తశుద్ధి లేని కారణంగా 10 సంవత్సరాల దాటిన ఉక్కు కర్మాగారం నిర్మాణానికి నోచుకోలేదని మండిపడ్డారు. ప్రైవేటు రంగంలో శంకుస్థాపనలే తప్ప ముందుకు కదిలింది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి చెల్లి పెళ్లి మళ్లీ మళ్లీ చేయాలి అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకసారి చంద్రబాబు రెండుసార్లు జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు కానీ పనులు ముందుకు సాగలేదు అన్నారు ఇప్పుడేమో తూగుదునమ్మ అంటూ ఈ అంశం మా ముందు లేదని ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి చావు కబురు చల్లగా చెప్పి కడప స్టీల్ ప్లాంట్ పై మోడీ ప్రభుత్వం మోసం చేస్తుందనడం మంత్రి కుమారస్వామి మాటల్లో తేటతెల్లమైందన్నారు. కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

# పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన టి.నరసింహులు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల అర్బన్ సీఐగాటీ నర్సింహులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సీఐ జీవన్ గంగనాథ్ బాబు అన్నమయ్య జిల్లా బి కొత్తకోటకు బదిలీ కావడంతో ఆ స్థానంలోకి టి నరసింహులు పులివెందుల అర్బన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తెలిపారు ఈ సందర్భంగా అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సిఐ నరసింహులు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి మునిగిన మినుము వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి జాకిర్ షరీఫ్



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో చెన్నుపల్లె గ్రామ పంచా యతీలోని రైతుల వ్యవసాయ పొలంలో వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను పొలాలను పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షం వలన చెన్నుపల్లి గ్రామం ద్వారా రాచెరువులో కలిసే వాగు నీరు పొలాల లోనికి రావడం వలన దిగువలో సాగులో ఉన్నటువంటి వరి, మినుము పంటలు నీట మునగడం జరిగినది. 60 ఎకరాలు వరి, 50 ఎకరాలు మినుము పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా నివేదిక ఉన్నత అధికారులకు పంపించడం జరిగింది. అని ఆయన అన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

## తాసిల్దార్ మధురవాణి..



కలసపాడు, మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ మధురవాణి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉంటాయని కావున ప్రజలు వారికి సంబంధించిన భూ సమస్యలపై వారి గ్రామాలలో నిర్వహించు సమయంలో అర్జీలను స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులతో ఏవో మ్యాగీ




చాపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సోమాపురం, మొరాయిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని మ్యాగీ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ మాట్లాడుతూ పెన్గల్ తుఫాను కారణంగా వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరికోతలను వాయిదా వేయవలసిందిగా మరి ఎవరైనా రైతులు వరి కోసి ఉన్నచో టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచవలెనని తెలిపారు. అధిక వర్షం వలన నిలబడిన నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని బయటకు పంపించాలాన్నారు. వర్షానికి తడిసిన ఏ పంట కైనా మొలకలు రాకుండా రుద్రావనాన్ని పిచ్చికారి చేయాలని రైతులకు తెలిపారు. తుఫాను తర్వాత తెగులు సోకకుండా ట్రై సైక్లోజోల్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెనని తెలిపారు. అలాగే పిఎమ్ఎఫ్‌బివై పథకం కింద రవిలో వేసిన మినుము పంటకు డిసెంబర్ 15వ తేదీ లోపల ప్రీమియం చెల్లించుకోవలయునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎఏ పుష్పలత మరియు గ్రామ రైతుల పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు ఒక్కసారి ఇలా చూడండి



వులివెందుల, మేజర్‌న్యూస్: చిన్నపాటి వర్షం కురిసిన వంక ను తలపించేలా జలమయం అవుతోందని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వాసవి కాలనీలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు ఒకసారి ఇలా చూడండి అని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. వివరాలకు వెళితే పులివెందులలోని వాసవి కాలనీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక వైపు ఇళ్ల మధ్యలో మురుగునీరు. దుర్గంధంతో అల్లాడిపోతున్నామని, వారానికి ఒకసారి ఇలా అవస్థలు పడాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి ఆ ప్రాంత వాసు లకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

# రికార్డులను పరిశీలించిన విద్యాశాఖ అధికారులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యాశాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు కమిషనర్ కార్యాలయ అధికారులైన డాక్టర్ కె. విజయ్ బాబు, డాక్టర్ వరప్రసాద్,డాక్టర్ జాన్ కిరణ్ బుధ పోరుమామిళ్ళలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రికార్డుల పరిశీలనకు రావడం జరిగింది. వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిసిఈ ప్రీ న్యాక్ బృందం కళాశాలలోని అన్ని విభాగాలకు వెళ్లి గత ఐదు సంవత్సరాలకు సంబధించిన వివిధ న్యాక్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈకళాశాల న్యాక్ గ్రేడుకు వెలుతున్న సందర్భంలో సిసిఈ బృందం ప్రీ విజిట్ చేసి పలు రికార్డుల నిర్వహణకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు కళాశాల అధ్యాపక సిబ్బందితో సమావేశమై కళాశాలకు మంచి గ్రేడు రావడం కోసం కళాశాలలో ఇప్పటికే చేసిన పనిని మరియు చేయవలసిన పనులను, రికార్డుల మెరుగుదలకై పలు విలువైన సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వరి పంటకు మోసులు

## చక్రాయపేట జడ్పీటిసి శివప్రసాద్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: ఫెంగల్ తుఫాన్ కారణంగా చక్రాయపేట మండలంలో రైతులు పండించిన వరి పంటకు మోసులు వచ్చి దెబ్బతిన్నాయని తెలిపారు. మండల వ్యాప్తంగా అనేక మంది రైతుల కుటుంబాలలో ఫెంగల్ తుఫాన్ తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. నష్టపోయిన రైతాంగానికి అధికారులు నాయకులు పంటను పరిశీలించి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు

# అరాచక శక్తులను అణచివేస్తాం

## సిఐ ఓబులేసు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: అరాచక శక్తులను అణచివేస్తామని సీఐ ఓబులేసు హెచ్చరించారు. కడప నగరం పరిధిలోని చిన్న చౌకు పోలీస్ స్టేషన్ లో బుధవారం సిఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. అలాగే మట్కా, జూదం, ఎర్రచందనం అక్రమ రవాణా, బియ్యం అక్రమ రవాణా, గంజాయి వ్యాపారము వంటి చట్ట వ్యతిరేకమైన కార్య కలాపాలను ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించేది లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యకలాపాలకు విఘాతం కలిగించే వారిని వదిలే ప్రసక్తే ఉండదన్నారు. ప్రభుత్వానిబంధనలు ఉల్లంఘించిన, వ్యతిరేకించినా ఊరుకునేది లేదన్నారు. కడప జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో సిఐగా విజిలెన్స్ విభాగంలో పని చేసిన ఓబులేసు..చిన్న చౌక్ సిఐగా బుధవారం బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న పూర్వపు సిఐ తేజ మూర్తిని ఉన్నతాధికారులు బదిలీ చేశారు..నంద్యాల జిల్లా ఆత్మకూరు లో సిఐ గా పని చేస్తూ చిన్న చౌక్ సిఐ గా అధికారులు బదిలీ చేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో మండల దీక్ష హెూమం



ఒంటిమిట్ట కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం చెర్లోపల్లె గ్రామంలో నూతన శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన అనంతరం మండల దీక్ష విరమణలో భాగంగా పూజా కార్యక్రమాలు బుధవారం గ్రామస్తులు మండల పురోహితులు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయ ఆస్థాన పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో ఆయన కుమారుడు ఏలేశ్వరం. మధుమూర్తి శర్మ, వీణ. మనోజ్ కుమార్ సహాయ సహకారాలతో శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామి మూలవరులకు శ్రీ సూక్త, పురుష సూక్త, విష్ణుసూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించి గ్రామస్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. మండల దీక్ష హెూమం, పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా నిర్వహించారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాజంపేట టిడిపి ఇంచార్జ్ సుగవాసి. బాలసుబ్రమణ్యం ఆ గ్రామానికి వచ్చారు. ఆయన గోత్రనామాలతో శ్రీ కోదండ రామస్వామికి అర్చకులు మధు స్వామి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు దీక్ష విరమణ కార్యక్రమానికి ఆహ్వానించబడిన బంధువులకు భోజన వసతి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల. నర్సింహారెడ్డి, కాంట్రాక్టర్ ఎస్. వెంకటరమణ, కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, వెంకట రెడ్డి, హరి రెడ్డి, మనోజ్ రెడ్డి, మాధవరెడ్డి, శేషారెడ్డి, చామ. వెంకటసుబ్బారెడ్డి, మౌలాలి, పత్తి. సుబ్బరాయుడు, రాజారెడ్డి, రోశయ్య, శివ, ఆంజనేయ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాలో హిందువులపై జరుగుతున్న దాడులతో ఆగ్రహజ్వాలలు

### - హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : బంగ్లాదేశ్ నందు హిందువులపై జరుగుతున్నటువంటి దాడులకు నిరసనగా బుధవారం మదనపల్లి పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.సొసైటీ కాలనీలోని రామాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది.అనంతరం ఏఓకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత ప్రభుత్వం కలగజేసుకొని విదేశాంగ మంత్రి ద్వారా అక్కడ జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలకు తెలియపర చాలని, యావత్ ప్రపంచం ఆ దాడులను ఖండించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ప్రపంచ శాంతి కోసం భారతదేశం ప్రయత్నిస్తుంటే, కొన్ని దేశాల్లో భారతీయులపై దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా భారతీయులపై కక్ష సాధింపు విడనాడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు యల్లంపల్లి ప్రశాంత్, భగవాన్, బర్నేపల్లి రవికుమార్, బండి ఆనంద్, దుర్గాప్రసాద్, మహేష్, సురేష్, రామ్మోహన్ రెడ్డి, నారద రెడ్డి,డి.ఆర్.జగదీష్, రవి, వెంకటరమణారెడ్డి, పచ్చిపాల వసంత కుమార్ పెద్దఎత్తున హిందువులు పాల్గొన్నారు.

## మోక్షిత మొబైల్ షాప్ ప్రారంభించిన ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ కోడూరు మండలం ఉర్లగడ్డ పోడుకు చెందిన వంకాయల మనోకర్, జ్యోతి ఆహ్వానం మేరకు ఈరోజు రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నందు మోక్షిత మొబైల్ షాప్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు బీమా తప్పనిసరిగా చేసుకోవాలి

### ఏవో లీలాకుమారి




ములకలచెరువు, మేజర్ న్యూస్: మండలంలో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా చేసుకోవాలని మొలకలచెరువు మండలం వ్యవసాయ అధికారిని లీలాకుమారి తెలిపారు. బుధవారం ములకలచెరువు మండలంచౌడసముద్రం గ్రామం, ములకలచెరువు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన ఉలవ పంటను పరిశీలించారు. ఉలవ పంటను సాగు చేసిన రైతులకు తగు సలహాలు, సూచనలను అందించారు ఈ సందర్భంగా లీలా కుమారి మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు వేసుకున్న వేరుశనగ పంట ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేదన్నారు. ఉలవలను సాగుచేసిన రైతులకుమంచి ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు 4 క్వింటాల్ రాబడి రైతులు గడుస్తుండడంతో లాభాలు పొందుతున్నట్లు తెలిపారు. మండలంలో డిసెంబర్ 31వ తేదీ వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంట బీమా ప్రీమియం కొరకు వేరుశనగ పంటకు సంబంధించి ఈనెల 15వ లోగా, వరి పంటకు ఈనెల 31వ తేదీలోగా రైతు సేవా కేంద్రాల ద్వారా లేక, కామన్ సర్వీస్ సెంటర్లో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో చౌడా సముద్రం గ్రామ పంచా యతీ సర్పంచ్ రాంబాబు నాయుడు, రైతులు, వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు - లారీ ట్రక్ ఢీ

### ఒకరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణ శివారులో బుధవారం తెల్లవారుజామున లారీ బస్సు ఢీకొని సంఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల లోకి వెళితే... తిరుపతి నుండి హైదరాబాదుకు వెళ్తున్న ఇంటర్సిటీ స్మార్ట్ ట్రావెల్స్ చెందిన బస్సు రాజంపేట భువనగిరి పల్లె ఆర్చి సమీపంలో కడప నుండి చెన్నైకి వెళ్తున్న ఐచర్ ట్రక్ వాహనాన్ని బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో ట్రక్కులో ఉన్న కర్ణాటక రాష్ట్రం దేవర హిప్పిగిరి చెందిన నిడగుండి పరమానంద్ (42) లారీ క్యాబిన్ లోనే తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రైవేట్ ట్రావెల్స్ చెందిన డ్రైవర్ లోకేష్ రెడ్డికీ కుడికాలు, క్లీనర్ కే నరసింహారెడ్డి కి చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి.బస్సులో ప్రయాణి స్తున్న తనుజ, ప్రవీణ్, సునీల్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి సీఐ యల్లం రాజు, ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ కాశీంపీర, సిబ్బంది చేరుకుని క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రాజంపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## తల్లిదండ్రులకు ప్రత్యేక ఆహ్వానాలు



పుల్లంపేట, మేజర్ న్యూస్ పాఠశాలల పేరెంట్స్ మీటింగ్లో పాల్గొనే తల్లిదండ్రులకు ప్రత్యేక రంగురంగుల కవర్లను ఏర్పాటు చేసి ఆహ్వానాలు పంపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు వరదారెడ్డి తెలియజేశారు.పిల్లలు తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొనడానికి ఎంతో ఉత్సాహంగా ఆనందంగా పాల్గొంటున్నారనీ, ఆహ్వానాలు పంపడానికి రంగురంగుల అందమైన కవర్లను తయారు చేసి ఆహ్వాన పత్రాలను అందులో పెట్టి తల్లిదండ్రులకు అందజేయడం ఆనందంగా ఉందని, పిల్లలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తూ ఉత్సాహంగా ఉన్నారని ప్రధానోపాధ్యాయులు వరదారెడ్డి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మహా సమావేశానికి పాఠశాల సమర్థమవుతుందని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలంకరణ, భోజనాలు వంటి కార్యక్రమాలను ఉపాధ్యాయులు అందరూ తమ తమ కర్తవ్యం గా భావించి పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు.

## వెంకటేష్ నాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - బాధితురాలు కోనేటి సులోచన



మదనపల్లె,మేజర్ న్యూస్ : భూవివాద గొడవల్లో భాగంగా తనతో సహా అధికారులపై తప్పుడు కేసులు బనాయించిన రియల్ వ్యాపారి మార్పూరి వెంకటేష్ నాయుడు అతని అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ బాధితురాలు కోనేటి సులోచన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణానికి చెందిన మార్పూరి వెంకటేష్ నాయుడి ఆస్తిని తాను కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నట్లు చెప్పారు.అయితే ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసినట్లు పాకాల,పులివెందుల సబ్ రిజిస్ట్రార్లపై ఆరోపణలు చేస్తూ వారిపై తప్పుడు కేసులు బనాయించాడని ఆమె వివరించారు. కాగా వెంకటేష్ నాయుడి వి తప్పుడు కేసులని రుజువు కావడంతో ఆయనపై చట్టపరమైన కేసులు నమోదై నట్లు తెలిపారు.తాను డబ్బు చెల్లించిన తర్వాతే పాకాల రిజిస్ట్రార్ ఆఫీసులో ఆస్తిని రిజిస్టర్ చేసి ఇచ్చాడని,అలాగే పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలోనూ తన పేరిట రిజిస్టర్ చేయించి ఇచ్చాడని చెప్పారు. ఈ నేపథ్యంలో భూముల ధరలు పెరగడంతో రిజిస్టర్ చేయించిన ఆస్తిని ఫోర్జరీ సంతకాలతో రిజిస్టర్ చేయించుకున్నట్లు వెంకటేష్ నాయుడు ఆరోపిస్తూ అడ్డం తిరిగాడని కోనేటి సులోచన స్పష్టం చేశారు. పైగా తనతో సహా పాకాల, పులివెందుల సబ్ రిజిస్ట్రార్లపై తప్పుడు కేసులు బనాయించాడని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తిరుపతి,కడప రిజిస్ట్రార్లు,స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ ఐజీ లోతుగా విచారణ చేసి వెంకటేష్ నాయుడు తప్పుడు కేసులు బనాయించినట్లు తేల్చారన్నారు. దీంతో వెంకటేష్ నాయుడిపై క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేశారన్నారు.తప్పుడు కేసులు బనాయించిన వెంకటేష్ నాయుడిపై పాకాల సబ్ రిజిస్ట్రార్ రహీముల్లా,పులివెందుల సబ్ రిజిస్ట్రార్ చంద్రమోహనలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కాగా వెంకటేష్ నాయుడు అనవసరంగా తనపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, అలాగే సామాజిక మాధ్య మాల్లో దుష్ప్రచారం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తన పరువుకి భంగం కలిగించిన వెంకటేష్ నాయుడు,ఇతని అనుచరులు పార్వతమ్మ, వెంకట్రమణారెడ్డి, రెడ్డిగోపాల్ నాయుడు,సునీతలపై హైకోర్టులో దావా వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సులోచన పేర్కొన్నారు.

## గంగమ్మ తల్లి శిలా ప్రతిష్ట కార్యక్రమమునకు హాజరైన రాజకీయ నాయకులు

రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం జగనన్న కాలనీ లో అక్కడి స్థానికులు శంకర ఈశ్వరయ్య ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి శిలా ప్రతిష్ట కార్యక్రమమునకు హాజరైన కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి యనమల రత్నయ్య జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాది శివకుమార్ పాల్గొన్నారు.

# పల్లె పండుగ ...ప్రగతి మెండుగా

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్... స్వయంగా ప్రభుత్వ శాఖల సమన్వయాన్ని పర్యవేక్షిస్తున్నారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసి పల్లెలకు అసలైన పండుగతీసుకురావాలనేది ప్రధాన సంకల్పం.

పల్లెలకు పండుగే.. ఈ మేరకు అభివృద్ధి పనులు చేపట్టి.. పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్ తొలి అడుగు వేసింది. "పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు" పేరిట కొత్త కార్యక్రమాన్ని చేపట్టి అక్టోబర్ 14 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు అంకురార్పణ చేశారు. 'పల్లెపండుగ' వారోత్సవాల్లో భాగంగా రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, మరో 500 కిలోమీటర్ల తారు రోడ్లు, 25 వేల గోకులాలు, 10వేల వాననీటి సంరక్షణ కందకాలతో పాటు గ్రామాల్లో అవసరమైన పనులను చేయడానికి సంకల్పించింది.

ఈ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు, గ్రామ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడానికి, గ్రామీణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మెరుగుపరిచేందుకు పెద్ద పునాది వేస్తుంది. ప్రజలంతా కలిసి తమ గ్రామాల్లో కావాల్సిన అభివృద్ధి పనులను వారే తీర్మానించుకున్నారు. దీనిలో ప్రజాప్రతినిధుల ప్రమేయం ఏమీ లేదు. శంకుస్థాపన చేసిన చోటే ఆయా పనుల పూర్తి వివరాలు ఉండాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పూర్తి పారదర్శకతతో పనులు జరగాలనేదే ప్రభుత్వ లక్ష్యం. దీనివల్ల గ్రామాల్లో నీటి, రవాణా, వ్యవసాయ వంటి రంగాలలో గణనీయమైన మెరుగుదల సాధ్యం అవుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామాల్లో ఆర్థిక స్థిరత్వం సృష్టించడంలో పల్లె పండుగ కార్యక్రమం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తోంది.

జిల్లాలో రూ 62 కోట్లతో... 1,33,967 మీటర్ల మేర సిసి, బీటీ రోడ్ల నిర్మాణం కొరకు 803 పనులకు ఆమోదం

అన్నమయ్య జిల్లాలోని 501 పంచాయితీలలో ఆగస్టు23న నిర్వహించిన గ్రామ సభలలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, ఆశయాలను సాధించే దిశగా జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో... కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా యంత్రాంగాన్ని వేగంగా సమాయుక్తం చేశారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నారు. గ్రామ సభలో ఆమోదం పొందిన పనులకు సంబంధించి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం సమన్వయంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా అన్నమయ్య జిల్లాలో రూ 62 కోట్లతో... 1,33,967 మీటర్ల మేర సిసి, బీటీ రోడ్ల నిర్మాణం నిమిత్తం 803 పనులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సత్వరం పరిపాలనపరమైన ఆమోదపు మంజూరు ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లాలో 718 పనులు ప్రారంభించి... 289 పనులను పూర్తి చేయగా 429 పనులు తుది దశ ప్రగతిలో ఉన్నవి. ఇప్పటికే 40,526 మీటర్ల పొడవుతో సిసి, బీటి రోడ్లు పూర్తి చేశారు. ఇందుకుగాను ఇప్పటి వరకు రూ.22.42 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకను ఉండగా 2156 మీటర్ల పొడవైన సిసి రహదారుల నిర్మాణాలు దాదాపు పూర్తి చేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పని పూర్తి చేసిన ప్రతిచోట చేపట్టిన పని తెలిపే వివరాలు, ప్రదేశం, ఎక్కడి నుంచి ఎక్కడిదాకా రహదారులు నిర్మించారు, ఎంత ఖర్చు చేశారు తదితర వివరాలను కూడా పని ప్రదేశంలో "సిటిజెన్ నాలెడ్జ్ సమాచార బోర్డులు" కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది.

## నియోజకవర్గం వారీగా సీసీ, బీటీ రోడ్ల పనుల వివరాలు

**1. నియోజకవర్గం పేరు : రాయచోటి**
మొత్తం చేపట్టిన పనులు: 158
అంచనా ఖర్చు: 16.66కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు: 26122 మీటర్లు
ప్రారంభించిన పనులు: 157
పూర్తయిన పనులు : 102
ప్రగతిలో ఉన్న పనులు: 55
పూర్తిచేసిన సీసీ/బీటీ రోడ్ల పొడవు : 17581 మీటర్లు

**2. నియోజకవర్గం పేరు : మదనపల్లి**
మొత్తం చేపట్టిన పనులు: 164
అంచనా ఖర్చు: 9.75కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు : 20404 మీటర్లు
ప్రారంభించిన పనులు : 163
పూర్తయిన పనులు : 68
ప్రగతిలో ఉన్న పనులు: 95
పూర్తిచేసిన సీసీ/బీటీ రోడ్ల పొడవు: 6746 మీటర్లు

**3. నియోజకవర్గం పేరు : పీలేరు**
మొత్తం చేపట్టిన పనులు: 121
అంచనా ఖర్చు: 6.22కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు : 14112 మీటర్లు
ప్రారంభించిన పనులు : 120
పూర్తయిన పనులు: 43
ప్రగతిలో ఉన్న పనులు: 77
పూర్తిచేసిన సీసీ/బీటీ రోడ్ల పొడవు: 5226 మీటర్లు

## నియోజకవర్గం వారీగా సీసీ, బీటీ రోడ్ల పనుల వివరాలు

**4. నియోజకవర్గం పేరు : తంబళ్లపల్లి**
మొత్తం చేపట్టిన పనులు: 123
అంచనా ఖర్చు: 6.37కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు : 12951 మీటర్లు
ప్రారంభించిన పనులు : 119
పూర్తయిన పనులు : 41
ప్రగతిలో ఉన్న పనులు: 78
పూర్తిచేసిన సీసీ/బీటీ రోడ్ల పొడవు : 3986 మీటర్లు

**5. నియోజకవర్గం పేరు : కోడూరు**
మొత్తం చేపట్టిన పనులు: 151
అంచనా ఖర్చు: 16.43కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు : 46988 మీటర్లు
ప్రారంభించిన పనులు : 146
పూర్తయిన పనులు : 35
ప్రగతిలో ఉన్న పనులు: 111
పూర్తిచేసిన సీసీ/బీటీ రోడ్ల పొడవు : 6987 మీటర్లు

**6. నియోజకవర్గం పేరు : రాజంపేట**
మొత్తం చేపట్టిన పనులు: 86
అంచనా ఖర్చు: 6.46కోట్లు
సీసీ/బీటీ రోడ్ల పొడవు : 13390 మీటర్లు
ప్రారంభించిన పనులు : 13
ప్రగతిలో ఉన్న పనులు: 13

### విజనరీ ఉన్న సమర్థుడైన నాయకుని పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి



రాష్ట్రంలో గత ఐదేళ్లు నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా అక్టోబర్ 14 నుంచి 20 వరకు గ్రామాలలో సిమెంట్, బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రవ్యాప్తంగా 4,500 కోట్ల రూపాయలతో 30 వేల అభివృద్ధి పనులను చేపట్టి శంకుస్థాపనలు, భూమి పూజలు చేశాం. దీంతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. చేపట్టిన పనులన్నింటినీ సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధికారులు శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. చాలావరకు చేపట్టినపనులు ప్రారంభోత్సవాలకు నోచుకుంటున్నాయి. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రామాలలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు, వీధిదీపాలు, మంచినీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. విజనరీ ఉన్న సమర్థుడైన నాయకుని పరిపాలనలో.. రాష్ట్ర అభివృద్ధిలో వస్తున్న మార్పుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో భాగస్వాములు అవుతుండడం సంతోషకరం. **- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**

### సంక్రాంతిలోగా పనులన్నీ నాణ్యతగా పూర్తి చేస్తాం



ప్రజల కోసం తీసుకునే ఏ నిర్ణయమైనా వారి మధ్యనే జరగాలి.. వారితోనే జరగాలి.. వారి వల్లనే జరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఒక మంచి సంప్రదాయం. గ్రామసభల తీర్మానాల మేరకు జిల్లాలో మొత్తంగా 1,33,967 మీటర్ల పొడవైన సిసి బిటి రోడ్లను నిర్మించాలని సంకల్పించి, ఇప్పటికే 40,526 మీటర్ల పొడవైన రహదారులను పూర్తి చేశాం. చిన్నచిన్న సాంకేతిక సమస్యలతో ఇంకనూ ప్రారంభించని పనులు కూడా త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పని పూర్తి అయిన ప్రదేశంలో సిటిజన్ నాలెడ్జ్ సమాచార బోర్డులను కూడా ఏర్పాటు చేస్తున్నాం. పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ శాఖల అధికారులు సమన్వయంతో పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. పనులన్నింటినీ నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం.బిల్లులు అప్లోడ్ చేసిన పిదప ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేస్తోంది. పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను సంక్రాంతిలోగా నాణ్యతగా పూర్తి చేస్తాం. ఈ సంక్రాంతి.. గ్రామ సీమల లోగిళ్ళలో సరికొత్త శోభను తీసుకువస్తోంది.

**- కలెక్టర్ శ్రీధర్ చామకూరి.**

### కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న గ్రామీణ అభివృద్ధి



గత ప్రభుత్వంలో పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక నిరంకుశతత్వ ధోరణిలో.. గ్రామీణ ప్రాంతాలలో కొంతమంది అజమానుషీలో పరిపాలన సాగింది. నేడు ఆ పరిస్థితి లేదు. గ్రామసభల తీర్మానంతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నాం. రోడ్లు నిర్మిస్తున్నాం. రోడ్డు సైడ్ కాలువలు, అవెన్యూ ప్లాంటేషన్ పనులు కూడా చేస్తున్నాం. ఇందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుండడం సంతోషకరం. రికార్డు సమయంలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు పూర్తి చేస్తుండడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. గుర్రంకొండ మండలం నగరి హరిజనవాడ ఎల్లుట్ల పంచాయతీలో రూ 5 లక్షల నిధులతో 133 మీటర్ల పొడవు, మూడు మీటర్ల వెడల్పుతో తూర్పుపల్లె - చెర్లోపల్లిని అనుసంధానిస్తూ సిసి రహదారులు నిర్మించుకున్నాం. గ్రామీణ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి మా ధన్యవాదాలు

**- ఎస్.లలిత, ఏపీ సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎల్లుట్ల గ్రామ సర్పంచ్**

### గ్రామంలో రహదారుల సొబగులు... అభివృద్ధికి చిరునామా చంద్రబాబు



మా గ్రామంలో రహదారుల సొబగులు ఏర్పడుతున్నాయి. అభివృద్ధికి చంద్రబాబు చిరునామా. గత 21 సంవత్సరాల నుంచి మా గ్రామంలో సరైన రోడ్లు లేవు. ఎవరూ పట్టించుకోలేదు. నీటి సమస్య, కరెంటు సమస్య ఉండేది. కూటమి ప్రభుత్వం వచ్చాక మాలో ఆశలు చిగురించాయి. పల్లె పండుగ కార్యక్రమం చేపట్టిన వెంటనే మా ప్రియతమ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మా గ్రామంలో సిమెంట్ రహదారికి భూమి పూజ చేయడం మా సమస్యల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. మండలంలోని దేవగుడిపల్లి గ్రామం రాజీవ్ కాలనీలో రూ.12.50 లక్షల ఖర్చుతో ప్రస్తుతం మా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. దీంతో గ్రామంలోని దాదాపు 200 కుటుంబాలకు మంచి జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చాక గ్రామంలో విద్యుత్ పోల్స్, వాటర్ పైప్ లైన్లు, నీటి కనెక్షన్ల పనులు పూర్తి చేసుకుంటున్నాం. ప్రభుత్వం నిధులు సమకూరుస్తుండడంతో గ్రామీణ ప్రాంతాలలో పనులు చేపట్టడానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. గ్రామాలన్నీ బాగుపడుతుండడం ఒక శుభ పరిణామం.

**- చింతా దిలీప్‌కుమార్ రెడ్డి, జల్లావాండ్లపల్లి నివాసి, దేవగుడిపల్లి గ్రామం, చిన్నమండెం మండలం**

## ఉపాధ్యాయుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చెందాదని మృతుని బంధువులు ఆరోపిస్తు న్నారు. ఈ సంఘటన తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై అబ్దుల్ జహీర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## విశ్వం కళాశాలలో ఈ-వికాస్, ఈ మ్యాగజైన్ విడుదల

కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని మండలం,అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులు, ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డిలు నవంబర్ నెల ఈ మ్యాగజైనుని విడుదల చేశారు.ఈ వికాస్ నందు నవంబర్ నెల కాలేజీలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రామ్స్,ఇండస్ట్రియల్ విజిట్ ప్రోగ్రామ్స్,కాలేజీ ఎంఓయూస్ మరియు ప్రతి కార్యక్రమం విషయాలను పొందుపరిచారు.నవంబర్ నెల నందు విద్యార్థులు సాధించిన ప్లేస్మెంట్ డీటెయిల్స్,అచీవ్మెంట్స్ ఫ్యాకల్టీకి సంబంధించిన జర్నల్ పబ్లికేషన్స్, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్,పేటెంట్స్, అవార్డ్సను పొందుపరిచామని ఈ మ్యాగజైన్ ఎడిటర్ అండ్ డీన్ పూజారి అంజప్ప తెలియజేశారు.ఈ మ్యాగజైన్ కాలేజీకి ప్రోగ్రెస్ కార్డు లాంటిది అని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.నవంబర్ నెల నుండి ప్రతినెల కాలేజీ ఒక ఈ మ్యాగజైన్ విడుదల చేయాలని,అది ప్రతి విద్యార్థికి మరియు వారి తల్లిదండ్రులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.



# పొలుసు పురుగు నివారణ పై జాగ్రత్తలు తీసుకోవాలి : శాస్త్రవేత్త శిల్పకళ

ముద్దనూరు, మేజర్‌న్యూస్: బత్తాయి పంటలను సాగు చేసిన రైతులు, ఆ పంటలకు సోకే పొలుసు పురుగు నివారణపై జాగ్రత్తగా ఉండాలని కడప కృషి విజ్ఞాన కేంద్రం, కీటక విభాగపు శాస్త్రవేత్త శిల్పకళ ఇక్కడి రైతులకు సూచనలు ఇచ్చినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం లోని ఆకుతోట పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కడప కె.వి.కె.కీటక విభాగపు శాస్త్రవేత్త శిల్పకళ రైతులకు పలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా బత్తాయి తోటల్లో పొలుసు పురుగు నివారణకు గాను మొదలు దగ్గర బెరడు పైన గోనె సంచితో రుద్ది డైమిథియేట్ 2 యమ్.యల్. లేదా ఇమిడాక్లోపిడు 0.5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి బెరడు తడిచే విధముగా పిచికారీ చేయాలని,బంక తెగులు నివారణకు గాను భోర్డో ఫేస్టు మిశ్రమాన్ని బెరడు కు పట్టించాలని, మంగునల్లి ఎక్కువగా ఉంటే స్పైయిరోమేసిఫెన్ 0.8 యమ్.యల్ కలిపి పిచికారీ చేయాలని శాస్త్రవేత్త శిల్పకళ ఇక్కడి రైతులకు సూచనలు ఇచ్చినట్లు వ్యవసాయ అధికారి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు రభి లో సాగు చేసిన పంటలను పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని సూచించినట్లు తెలిపారు. రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు యన్.రామ సుంధర్ రెడ్డి మరియు ఆత్మ ఏటీఎం తరుణ్ కుమార్ రెడ్డి,అలాగే గ్రామ రైతులు, పాల్గొనడం జరిగిందన్నారు.

# చాపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



చాపాడు, మేజర్‌న్యూస్: చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ ఓబులేసు ఆద్వర్యంలో పలు రికార్డులు, రిపోర్టులు, రిజిస్టర్‌లు, ప్రయోగశాల, మందుల గది, డెలివరీ చేసే గదినీ, ప్రగతి రిపోర్ట్స్ ను గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే,డ్రైడే పాటించాలని, ప్రజలు దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని , దోమ పుట్టకూడదు కుట్టకూడదు అనే నినాదాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఇంటి చుట్టూ పక్కల అపరిశుభ్రత ఉండకూడదని ఆయన తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా ప్రజలు అనారోగ్యం కారణంగా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని ,చికిత్సలు చేసుకోవాలన్నారు . ప్రస్తుతం మండ లంలో ఏవిధమైన అంటూ వ్యాధులు లేవని డాక్టరు రాజేష్ కుమార్,డాక్టర్ ఓబులేసులు జోనల్ మలేరియ అధికారికి వివరించారు. డాక్టర్ శ్రీవాణి చియ్యపాడు గ్రామంలో 104 వాహనంలో ప్రజలకు చికిత్సలు అందించారు.ఆయన వెంట నిత్యపూజయ్య, ఆఫీస్ సబర్డినేట్ భాష పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశానోడల్ అధికారి సుకన్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, ప్రసాద్, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మా. వైద్య సిబ్బంది సునీత, అరుంధతీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణకై శాస్త్రవేత్తల సలహాలు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో బుధ వారం ఆ గ్రామంలోని హైస్కూల్ ఆవరణంలో ఆ గ్రామంలో అరటి సాగు చేస్తున్న రైతులకు అరటిలో సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణ కొరకై ఆ గ్రామంలో ఉద్యాన అధికారి జి, రాఘవేంద్ర రెడ్డి మరియు అరటి పరిశోధన స్థానం పులివెందుల తెగుళ్ళ శాస్త్రవేత్త సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ సిగటోక ఆకు మచ్చ తెగులు నివారణ కొరకై చేపట్టవలసిన యజ మాన్య పద్ధతుల గురించి వివరిస్తూ అరటిలో భూమిలోని తేమ శాతాన్ని బట్టి డ్రిప్ ద్వారా నీరు అందించాలని అలాగే అధిక మోతాదులో యూరియా వాడకుండా సిఫారసు చేసిన మోతా దులో నత్రజని పొటాష్ ఎరువులు వాడాలని రైతులకు వివరించారు. అలాగే గెల వేయకముందు మందు పిచికారి చేసిన ప్రతిసారి 10 మిల్లి లీటర్ల నీటికి మినరల్ బనానా ఆయిల్‌ను కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు వివరించారు. అలాగే అరటిలో మంచి గెల రావడానికి అరటి చెట్టు పై కనీసం 12 ఆకులు పచ్చదనంగా ఉండాలని అనవసరంగా రైతులు ఆకులు కోయకూడదని రైతులకు ఆయన తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితులలో అరటి గెలలకు తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉండటం వలన గెలలపై గార వస్తుందని దీని నివారణకు అరటి గెలలు వేయకమునుపే పూ మొగ్గలకు ఇంజక్షన్లు వేసుకోవాని ఆయన రైతులకు వివరించారు. అలాగే అరటి గెలలు వేసిన తర్వాత నివారణకు ఇమిడాకులోపిడ్ 0.4 మిల్లి లీటర్ల నీటికి లేదా పిప్రో అనిల్ 2 మిల్లి లీటర్ల మిల్లి లీటర్ల కలుపుకొని పిచికారి చేసుకోవాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కోమన్నోతల రైతు సేవ కేంద్రం సహాయకులు కే, పవన్ కళ్యాణ్, తాతిరెడ్డి పల్లె గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంధత్వం నిర్మూలనకు కృషి చేద్దాం

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్:అందత్వం లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామంలో పుష్పగిరి విట్రియో రెటినా ఇన్‌స్టిట్యూట్ (పివిఆర్‌ఐ) కడప, భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రై.లి. లిమిటెడ్, సహకారంతో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ కంటి పరీక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్ళు ప్రధానమైన భాగమని కంటి చూపుతో ప్రపంచాన్ని చూడవచ్చునని అలాంటి కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు కళ్ళు లేకపోతే ప్రపంచమే చీకటికి కనిపిస్తుంది అన్నారు ప్రపంచంలో చాలామంది అందత్వంతో బాధపడుతున్నారని వారందరికీ దాతల సహకారంతో కలిసి పోయే విధంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతుందని అందుకు అనుగుణంగా చంద్రబాబు నాయకత్వంలో పరిపాలన కొనసాగుతుందన్నారు సామాజిక ఆరోగ్య కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం, పివిఆర్‌ఐ సీనియర్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ బృందం మరియు భారతి సిమెంట్ సిబ్బంది, కలిసి నివారించగల అంధత్వాన్ని ఎదుర్కోవడానికి, దృష్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తీసుకువచ్చింది. పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాలు మరిన్ని ఏర్పాటు చేసి మరింత చేరువవాలన్నారు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు పుష్పగిరి కంటి ఆసుపత్రి సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమం స్థానిక స్పాన్సర్‌ల సహకారంతో సరసమైన కంటి సంరక్షణను అందించడానికి పి వి ఆర్ ఐ మిషన్‌కు అనుగుణంగా చేస్తుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 153 మందిని పరీక్షించారు. వీరిలో 83 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా కళ్లద్దాలు మందులు పంపిణీ చేయగా, 24 మందికి కంటిశుక్లం శస్త్ర చికిత్స నిమిత్తం కడపలోని పుష్పగిరి కంటి వైద్యశాలకు తరలించారు. అయితే వైద్య శిబిరానికి వచ్చిన అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడుగుతూ దగ్గరుండి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి వైద్య పరీక్షలు చేయించారు దీంతో అవ్వ తాతలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి వైద్య శిబిరం సిబ్బంది భారతి సిమెంట్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# 30 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం ?



బద్వేల్, మేజర్‌న్యూస్: పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని రాబడిన సమాచారం వేరకు బుధవారం ఎన్ఫోర్స్ డిపార్ట్మెంట్ అధికారులు 30 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని లారీ డ్రైవర్‌ని సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడి కొన్ని గంటలు కావస్తున్న దీనిపై రెవెన్యూ అధికారులు ఇవి రేషన్ బియ్యం అవునా కాదా అని కొద్ది శాతం బియ్యాన్ని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్ధారణకు పంపించామని చెప్పడం కొసమెరుపు. గతంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని అనుమానం రావడం వెంటనే సంబంధిత అధికారులు వాహనాన్ని అదుపులోకి తీసుకొని వాహనంలో ఉన్న బియ్యం పరిశీలించి వెంటనే వాహనం ద్వారా రవాణా యజమానులను గుర్తించి వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించిన అనంతరం వాహనంలో ఉన్న బియ్యాన్ని వాహనాన్ని స్వాధీనపరచుకొని పోలీస్ శాఖకు సరెండర్ చేస్తూ ఉండడం పరిపాటి కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్టాలు మార్పులు వచ్చాయో ఏమో కానీ అవి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం అదుపులోకి తీసుకున్న వాహనంలోని బియ్యం అని తెలిసినప్పటికీ వాటిని రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకొని పంచనామా రాయకుండా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రేషన్ బియ్యం అవునా కాదా నిర్ధారణ కొరకు ల్యాబ్ కు పంపించినట్లు విశ్వనీయ సమాచారం. అక్రమంగా రవాణాకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం మైదుకూరుకి చెందిన ఓ ప్రజా ప్రతినిధికి సంబంధించినవిగా విశ్వనీయ సమాచారం.ఒక ప్రక కూటమి అధినాయకుడు పేద ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని ఉద్దేశంలో సాయి శక్తులా కృషి చేస్తుంటే మం డలాల పరిధిలోని కార్యకర్తలు ప్రజా ప్రతినిధుల అండ దండలతో యదేచ్ఛగా రేషన్ షాప్ డీలర్ల వద్ద మరియు స్థానికుల వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి విచ్చలవిడిగా అక్రమ రవాణాకు దందాకు పాల్పడుతున్నారు. కడప జిల్లాలో ప్రధమంగా బద్వేల్ మైదుకూరు నియోజకవర్గ గ్రామ పరిసరాల ప్రాంతాల నుంచి అధికంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం మిల్లుల ద్వారా రేషన్ బియ్యానికి పాలిష్ పెట్టి అక్రమ రవాణా చేస్తున్నట్లు ఉన్నత అధికారులకు తెలిసిన ప్పటికి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పేదల కడుపు కొట్టి అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. ఉన్నతఅధికారుల ఆదేశాల మేరకు రేషన్ బియ్యని నిజనిర్ధారణ కోసం ల్యాబ్ లో పరీక్షల నిమిత్తం నిర్ధారణ వచ్చిన తర్వాత అధికారులు ఏమి చెప్తారో వేచి చూద్దాం.

# అజారుద్దీన్ జీకే గ్రూప్ తరుపున రూ. 55వేలు ఆర్థిక సహాయం



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు పి మండలం వివరాల్లోకెళితే వేలూరు గ్రామం , చిలకలూరిపేట తాలూకా, గుంటూరు జిల్లాకు చెందిన క్రాంతి కుమార్ గారు మన అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల సహకారం కోరారు. వివరాల లోకి వెళితే క్రాంతి కుమార్ దంపతులకు చైతన్య అనే బాబు పుట్టాడు. పది రోజుల క్రితం బాబు శ్వాసకోశ సరిగా లేక విజయవాడ హాస్పిటలుకు పిలుచుకుని వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు బాబుకు గుండె సంబంధిత ఇబ్బంది ఉందని అది రక్తమును గుండె నుంచి కింది భాగాలకు సరఫరా చేసే నాళం అందులో కొవ్వు శాతం ఎక్కువ అవ్వడం వలన పెద్ద సమస్యగా మారింది. బాబు ఆపరేషన్ కోసం 8,00,000 ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. క్రాంతి నెలకు 13,000 జీతం వచ్చే ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. క్రాంతి ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యులో ఉన్న ఒకరు గతంలో అజారుద్దీన్ జీకే గ్రూప్ నుంచి చేసిన ఆర్థిక సహాయాల గురించి ఆయనకు తెలియజేశారు. ఆపరేషనుకు 8 లక్షలు అవుతుంది అని డాక్టర్లు తెలిపారు. క్రాంతి అజారుద్దీన్ జీకే గ్రూప్ అధినేత మహమ్మద్ అజారుద్దీన్ కు చైతన్య కు సంబంధించిన గుండె జబ్బు గురించి తెలియజేశారు. అజారుద్దీన్ త్వరగా స్పందించి తమ వాట్సాప్ గ్రూప్‌లో ఉన్న 1,50,000 సభ్యుల నుంచి 55,000 ఆర్థిక మొత్తాన్ని సేకరించి నేరుగా చిలకలూరిపేట వెళ్లి క్రాంతి దంపతులకు అందజేశారు. ఈ మంచి పనికి సహకరించిన తమ అజారుద్దీన్ ఫండ్స్ అడ్మిన్స్ తమ్ముళ్లందరికీ అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు బజారును తెరిపించండి

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి, మేజర్‌న్యూస్ :ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణం లో ఉన్న రైతు బజారును తెరిపించాలని వేంపల్లికి వచ్చిన కడప జిల్లా పంచాయితీ అధికారి గండికోట రాజ్యలక్ష్మిని కోరినట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఆమెతో కలసి స్థానిక ప్రియాతోటలో డ్రైనేజి సమస్యను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ పంచాయితీ ఆధ్వర్యం లో ప్రయివేటు స్థలంలో ఉన్న మార్కెట్‌ను తీసివేసి రైతు బజారు కు తరలించాలని జిల్లా సంయుక్త అధికారి అధితిసింగ్ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కోరినట్లు చెప్పారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెల్లి రైతు బజారు తెరిపించేందుకు కృషి చేస్తామని చెప్పినట్లు తెలి పారు ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని వచ్చే ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలి...!

### మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి





బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం బద్వేల్ మునిసిపల్ కమీషనర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి పలు సమస్యలపై వచ్చు ప్రజలకు మెరుగైన సేవలు అందించా లని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రికార్డులు నిర్వహణ అంశాలపై డాక్టర్ శరత్ చంద్ర మరియు పీహెచ్ సి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ల్యాబ్, ఫార్మసీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశా రు. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్,కోటవీధి , గుంతపల్లెలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ ప్రజలు వైద్య సేవలో భాగంగా వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్ర మునకు వచ్చేప్పుడు వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఆధార్‌కు లింకు అయిన మొబైల్ నంబర్ గల మొబైల్ తప్పక తీసుకొని వచ్చిన ఎడలమొబైల్ ద్వారా వారి ఆధార్ తో వారిఆరోగ్యవివరాలు, వాడేమందులు ఆన్లైన్ ద్వారా వారి మందుల వివరములు తెలుసుకునేందుకు మరియు వైద్యము చేసిన తర్వాత వివరాలు నమోదు చేయుటకు ఎంతో ఉపయోగపడు తుంద న్నా రు. పురపాలక సంఘం లోని నాలుగు ఆరోగ్యకేంద్రాలలో తగినంత మంది సిబ్బందితో పాటు అన్నిపరీక్షలు (లిక్విడ్ ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు, లివర్ ఫంక్షన్ టెస్టు, షుగర్ మొదలయిన అన్నిరకాల టెస్టులు )అధునాతనమైన పరికరాల ద్వారా ఉచితముగా పరీక్షల నిర్వహించి వ్యాధికి అవసరమైనమందులను ఉచితముగా పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉచితముగా అందించే ఈ సౌకర్యాలను బద్వేల్ పురపాలక సంఘము ప్రజలు సద్వినియోగము చేసుకోవాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో కేంద్రం మునిసిపల్ కమిషనర్ తమకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు ఇచ్చే మందులనుపెట్టుకోవటానికి రాక్ లు అవసరం వున్నాయని కమీషనర్ దృష్టికి తేవడంతో కమీషనర్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు ఈ విషయంపై దృష్టికి తీసుకెళ్లి సకాలంలో అందజేస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలి సిబ్బందికి సూచించారు

# నేడుబద్వేలు సబ్ స్టేషన్ నందు సోలార్ రూఫ్ టాప్ పై అవగాహన సదస్సు

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కుళ్ళాయప్ప

బద్వేల్, మేజర్‌న్యూస్: స్థానిక బద్వేల్ సబ్ స్టేషన్ కార్యాలయం నందు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన సోలార్ రూఫ్ టాప్ పథకంపై సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు ప్రజలకు అవగాహన సదస్సు గురువారంకార్యక్రమం నిర్వహి స్తున్నట్లు బద్వేలు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళ్ళయప్ప బుధ వారం ఒక ప్రకటనలో ఈ కార్యక్రమానికి సంబంధించి బద్వేల్ ఏఈ చిన్నయ్య మాట్లాడుతూ గృహ విద్యుత్ వినియోగదారులు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకో వడం పట్ల విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయని అవసరమేరకే విద్యుత్తును వినియోగ వించు కోవచ్చుఅన్నారు విద్యుత్ వల్ల అధికంగా వచ్చే బిల్లులను భారీగా తగ్గించుకోవచ్చు అని ఏఈ తెలిపారు.కావున సోలార్ గ్రూప్ ఆఫ్ అవగాహన సదస్సుకు మండలంలోని ల ప్రజలు రేపు గురువారం ఉదయం 11 గంటలకు బద్వేల్ విద్యుత్ సబ్స్టేషన్ నందు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నీ సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల వినియోగదారులకు కలుగు లాభాల గురించి అధికా రులు తెలుపుతారని కావున ప్రతి ఒక్కరు ఈ అవగాహన సదస్సు పాల్గొని వారి వారి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని వారు కోరారు.

# కోమాన్నుతల గ్రామంలో శ్రీ పాలేటి గంగమ్మ తల్లి నిర్మాణానికి భూమి పూజ



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలం కోమాన్నుతల గ్రామము లో శ్రీ ఆలేటి గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం ఆ గ్రామంలో పున ర్నిర్మాణం చేసి భూమి పూజ నిర్మించామన్నారు. ఆ గ్రామ స్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ దేవత ఆలయాన్ని సుమారు 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. అలాగే కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉం దన్నారు. దైవ కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని ఆయన అన్నా రు. ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా గ్రామంలో గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో పంట లు సుభిక్షంగా పండాలని ఆ గంగమ్మ తల్లిని ఎప్పుడు మేము ప్రార్థిస్తూ ఉంటామని ఆ గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రశ్నపత్రం లీకేజ్ ఘటన బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి

### వీసీ కె.కృష్ణారెడ్డికి పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాయచోటి పట్టణం లో నిర్వహించిన డిగ్రీ మూడవ సెమిస్టర్ సాంస్కృత పరీక్ష లీకేజ్ ఘటన పై విచారణ జరిపి క్రమశి క్షణ చర్యలు తీసు కొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పిడిఎస్ యు ఆధ్వ ర్యంలో బుధవారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి కృష్ణారెడ్డికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అం కన్న మాట్లాడుతూ..డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఉమ్మడి కడప జిల్లాలో వివిధ ప్రాం తాల్లో ప్రభుత్వ,ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం జరుగు తున్నాయని మం గళవారం రాయచోటిలో పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డిగ్రీ మూడవ సెమి స్టర్ సాంస్కృత పరీక్ష పేపర్ లీకేజ్ అయినట్లు వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు కొట్టిం దని అయితే ఆ పరీక్షను రద్దు చేశారని,ఈ ఘటన వెనక రాయచోటిలో బాధ్యులు ఎవరైనా సరే వారిని వదిలిపెట్టకుండా నిష్పక్షపాతంగా క్రిమినల్ కేసులో నమోదు చేయాలని ప్రతిభ గల విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత యోగివేమన విశ్వవిద్యాలయం అధికారుల పై ఉందని, విద్యార్థు లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ,కడప పిడియస్ యు నగర నాయకుడు ముబారక్ భాషాలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గేదె మృతి




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపూర్ మండలం పరిధి లోని జంగంపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పిడుగు పడి గేదె మృతి చెందింది జంగంపల్లి గ్రామానికి చెందిన అనిమల రాఘవ రైతు తనకున్న గేదెలను ఉదయం మేతకు తీసుకెళ్లి మధ్యాహ్న వాడి తోలుకొని వచ్చి ఇంటి సమీపంలో చెట్టు కింద కట్టేశారు అకాలంగా వచ్చిన వర్షంలో ఆ చెట్టు పై పిడుగు పడింది దీంతో ఆ ప్రాంతంలో ఉన్న గేదె మృతి చెందింది ఉదయం 5 లీటర్లు సాయంత్రం ఐదు లీటర్లు పాలిస్తున్న ఈ గేదె మృతి చెందడంతో యాజమాని లబో దిబోమంటూ మొత్తుకుంటున్నారు ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని రైతు తెలిపారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం లోపట నుం తల గ్రామానికి చెందిన గొడ్డుమర్రి శ్రీనివాసులు తమ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇప్పట్ల గ్రామ సమీపాన వున్న లీలావతి చారీ ట్రాస్టబుల్ లో వృద్దులకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా సంవత్సరానికి ఒక్కసారైనా ఇలాంటి వృద్ధులకు అన్నదానం చేయడం వృద్ధులకు కడుపు నింపడం మన తల్లిదండ్రులకు కడుపు నింపడంలా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే మా తల్లి ప్రథమ వర్ధంతి రోజు అన్నదానం చేయడం అలాగే తమ చేతుల మీదుగా వడ్డియడం చాలా సంతోషకరమని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నందలూరు రైల్వే కేంద్రం నిర్వీర్యం దిశగా అడుగులు

### వందల ఎకరాల రైల్వే స్థలం ఉన్న రైల్వే కేంద్రం.
### మొన్నా పర్మినెంట్ వే సెక్షన్ ను, నిన్న రన్నింగ్ రూమ్ క్రూను, నేడు ఆర్పిఎఫ్ కార్యాలయాలను తరలింపు
### రాజంపేట పార్లమెంటరీ నాయకులు ప్రచారం ఆర్భాటంగా చేస్తున్నారు
### నందలూరు రైల్వే కేంద్రానికి ఒరిగింది ఏమీ లేదు




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు అంటే రైల్వే పరంగా డివిజన్ లోనే కాకుండా జోనల్ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రాంతం. నేడు నందలూరు రైల్వే కేంద్రం ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా రైల్వే అధికారులు అడుగులు వేస్తున్నాను. గత మూడు సంవత్సరాల నుండి పూర్తిగా నందలూరు లో ఉన్న అన్ని శాఖలను ఇతర స్టేషనులకు మార్చుకుంటూ ముందుకు పోతున్నారు. నందలూరు రైల్వే కేంద్రం నందు గతంలో డివిజన్ స్థాయికి దీటుగా అన్ని శాఖలు ఇక్కడ ఉండేవి, రాను రాను ఒక్కొక్క శాఖను ఒక ప్రాంతానికి తరలిస్తూ నందలూరు స్థితిగతులనే మార్చిన ఘనత రైల్వే శాఖ అధికారులది. వీరికి తోడుగా ఆ ప్రాంతం నాయకులు తీసుకోవచ్చు మండలంలోని శాఖలను ఒక్కొక్కటిగా ఇతర ప్రాంతాలకు తరలించుకు పోయారు. కొన్ని వందల ఎకరాల రైల్వే స్థలం ఉన్న ఎటువంటి స్థలము లేని చోట రైల్వే శాఖల ను తీసుకుని పోవడంలోని ఆంతర్యం ఏమిటో తెలియని పరిస్థితి. బ్రిటిష్ కాలము నుండి రైల్వేకి ప్రాముఖ్యత వహించిన నందలూరు పై నాయకుల్లో అధికారుల్లో చిన్న చూపు ఉండడం పై స్థానికంగా ఉన్న ప్రజలు ఆలోచనలో పడ్డారు. మొదట పర్మినెంట్ వే సెక్షన్ ను నందలూరులో ఎప్పటి నుండో ఉన్న దానిని రాజంపేటకు తరలించుకుపోవడం మొదలైన ఈ పర్వం గత సంవత్సరములో డ్రైవర్లు, గార్డ్ నందలూరు నుండి ఎర్రగుంట్ల కు మార్చ దం జరిగింది. అ నియోజకవర్గంలోని నాయకుడు వారి ప్రాంతాలలో రైల్వే అభివృద్ధి కొరకు కృషి చేస్తూ ముందుకు పోతుంటే, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం లో మాత్రం పత్రిక ప్రకటనలతో ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప రైల్వే పరంగా ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదని నందలూరు లోని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్. పి. ఎఫ్) కార్యాలయాన్ని లోలోపల రాజంపేట లో ఏర్పాటు చేసే దిశగా పనులు జరుగుతూ ఉండడం దానిని బయటకు రానికుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటా ముందుకు పోతున్నారు. రాజంపేటలో రైల్వేకు సంబంధించిన స్థలం లేకపోయినప్పటికీ అక్కడ కార్యాలయాల ఏర్పాటుకు సుముఖత చూపు తుండడం పై నందలూరులోని ప్రజలు విస్మయానికి లోనవుతున్నారు. ప్రస్తు తం ఉన్న ఈ కార్యాలయాన్ని రాజంపేటకు తరలిస్తే నందలూరు రైల్వే కేంద్రం అని చరిత్ర పూటల్లో చదువుకోవడమే తప్ప ఎటువంటి విశ్లేషకులు అంటు న్నారు. నాడు ఒక వెలుగు వెలిగిన నందలూరు రైల్వే కేంద్రం నేడు పూర్తిగా నిర్మానుషంగా ఉండడం చూస్తుంటే ఇది అధికారుల తప్పిదమా , లేక నాయ కుల నిర్లక్ష్యమా తెలియడం లేదు. నందలూరు రైల్వే కేంద్రాన్ని పూర్వ వైభవాన్ని తీసుకొస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత నందలూరు మండలం వైపు చూడని నాయకుని ఉన్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా నాయకులు గళం విప్పి నందలూరు రైల్వే కేంద్ర ప్రాముఖ్య తపై అధికారులతో మాట్లాడి పూర్వ వైభవం తెస్తారో.., లేక పూర్తి నిర్వీర్యం చేస్తారు వేచి చూడాలి.

# ప్రశాంతంగా రైల్వే సంఘాల గుర్తింపు ఎన్నికలు



నందలూరు మేజర్‌న్యూస్: భారతీయ రైల్వేకి సంబంధించి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిన గుర్తింపు సంఘాలకు ఎన్నికలు బుధవారం ప్రారంభమయ్యాయి. నందలూరు రైల్వే కేంద్రంకు సంభందించి సుమారు 400ఓట్లు ఉండగా ఉద్యోగం చేస్తున్న వారు కోడూరు నుండి కనమలోపల్లి వరకు ఉన్నారు. వారు ఓటు హక్కు వినియోగించుకునేం దుకు మూడు రోజులు(4.5.6) ఈ ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని గుంతకల్ డివిజన్ అధికారులు తెలిపారు. ఇందులో కార్మిక సంఘాలు తమ పరిధిలో ఉండే కార్మికులతో ఓటు హక్కును వేయించుకునే బాధ్యత ఉంటుందని అన్నారు. ఎందుకు నందలూరు రైల్వే ఇన్స్టిట్యూట్ ఆవరణలో ఓటింగ్ ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. సుమారుగా 50 శాతం వరకు పోలింగ్ అయి నట్లు అంచనాలు వేశారు. వేరే స్టేషన్లో పనిచేసే కార్మికులు మరో రెండు రోజు లు అవకాశం ఉండటంతో వారు కూడా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొం టార ని ఎన్నికల అధికారి తెలియజేశారు. ఈ ఓటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నందలూరు ఆర్పిఎఫ్ ఎస్ఐ త్రివేణి ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకున్నట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో సివిల్ ఏఎస్ఐ శంకర్‌నాయక్, ఆర్‌పిఎఫ్ ఏఎస్ఐ కానిస్టేబుల్‌లు, గవర్నమెంట్ రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ




రాజంపేట, మేజర్ న్యూస్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగు తున్న అత్యాచారాలకు, దాడులకు నిరసనగా రాజంపేటలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ జరిగింది. వర్షానికి సైతం లెక్కచేయ కుండా హిందువులనుకాపాడండి, వందే మాతరం అనే నినాదాలతో పట్టణం మార్మోగింది. రాజంపేట కొత్త బస్టాండ్ నుంచి సబ్ కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, హిందూ ఐక్యవేదిక కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ చొరవతో తల్లి చెంతకు బిడ్డలు

### రాజంపేట సబ్ కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలో తల్లి దగ్గర నుంచి దూరం చేసిన పిల్లలను తిరిగి తల్లి దగ్గరకు చేర్చిన సంఘటనలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి చేసిన కృషిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. రాజంపేట కు చెందిన నజ్మా, చైతన్య పాఠశాలలో చదువుతున్న తన పిల్లలను వారి తండ్రి తనకు తెలియకుండా పాఠశాల నుంచి తీసుకెళ్లిపోయాడని, నిస్సహాయ స్థితిలో ఉన్నానని సహాయం చేయవలసిందిగా సబ్ కలెక్టర్ నైదియా దేవికి ఆవేదనతో విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్, పిడి ఐసిడిఎస్, సిడిపిఓ రాజంపేట మరియు పోలీసు సిబ్బందితో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేశారు. ఈ బృందం బెంగుళూరు వెళ్లి పిల్లలను తీసుకువచ్చి పిల్లల తల్లికి డిసెంబర్ 4న అప్పగించారు. ఎంతో చాకచక్యంగా పిల్లలను తల్లి దగ్గరకు చేర్చిన బృంద సభ్యులు... వై హరినాథ్ (కానిస్టేబుల్), రమణ (కానిస్టేబుల్), సాదిక్ నిసా (వన్ స్టాప్ సెంటర్, రాయచోటి), శైలజ (సోషల్ వర్కర్, జిల్లా పిల్లల రక్షణ యూనిట్, రాయచోటి) లను రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి అభినందించారు. ఈ సందర్భంగా వెంటనే చర్యలు చేపట్టి పిల్లలను తల్లి దగ్గరికి చేర్చిన రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అవినీతి తహసీల్దారుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : సిపీఐ




మదనపల్లెటౌన్, మేజం న్యూస్ : వారం రోజు లుగా మదనపల్లి మండల తహశీల్దారుపై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పా లని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు డిమాండ్ చేశారు. తహశీల్దారుపై చర్యలు తీసుకొని,మండలంలో భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు పరిష్కారం చేయాలని సమస్యను ముడుపులు అడుగుతున్న మదనపల్లి తహశీల్దార్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీనే స్వయంగా తన భూమి ముటేషన్ చేయడానికి లక్ష రూపాయలు లంచం అడిగిందని ఆరోపణలు చేసినా జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అవినీతి తహశీల్దారుపై శాఖపరమైన చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొన సాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, ముణి కాటయ్య, నీలావతి, నిర్మల, గోపాల్, మల్లికార్జున, వెంకటేష్, కుమారి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కోడూరులో ముప్పి ఏరును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రాష్ట్రంలో నాలుగు రోజుల నుండి కురుస్తున్న అధిక వర్షాలు కారణంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలుచోట్ల ఏర్లు రావడం వల్ల ఇబ్బందులకు గురౌతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు మంగళవారం రైల్వేకోడూరు మండలం కొత్తకోడూరు నుండి రాజీవ్ గిరిజన కాలనీని కలుపుతూ ముప్పి ఏరుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించారు.కాగా ముప్పి ఏరుకి అటువైపు నివసిస్తున్న రాజీవ్ గిరిజన కాలనీ ప్రజలు కాజ్ వే వద్ద చాపలు పడుతుండగా వారితో మాట్లాడుతూ ఏరులో వరద ఉధృతి ఎక్కువగా ఉందని పిల్లలను ఏటి వద్దకు రానివ్వొద్దని నీటి ప్రవాహం తగ్గేంత వరకు జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు.అదే విధంగా స్థానికంగా నివసిస్తున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిరంతరం అందుబాటులో అండగా ఉంటానని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం దృష్టిలో గుంజన ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం

## టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి





రైల్వేకోడూరు, మేజర్ న్యూస్‌బీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో గుంజను నది ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం ఉందని, అతి త్వరలోనే పనులు ప్రారంభించి ఇబ్బందులు లేకుండా చేస్తామని రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్, అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానందరెడ్డి తెలియజేశారు. బుధవారం రైల్వేకోడూరు స్థానిక నరసరంపేటలో గుంజన ఏరు పరివాహక ప్రాంతంలో పర్యటించి, అనంతరం అక్కడ పరిస్థితులను ప్రత్యక్ష పరి శీలన చేసి, స్థానికులు తమ సమస్యలను కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గుంజన ఏరుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నానని, ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు, ముఖ్యమంత్రి స్పందించారని అతి త్వరలో నిర్మాణానికి అనుమతులు రానున్నాయని, పనులను త్వరగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్థానికులకు వివరించారు. ఈ ప్రాంత ప్రజల కోసం పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రిచే ఆమోదం చేసుకోనున్నా మని పాలన అనుమతులు కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు, ఇక్కడి ప్రజల అవసరాలు వారి ఇబ్బందులు తనకు తెలుసునని ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వారికి హామీ ఇచ్చారు, అపోహలకు తావు ఇవ్వరాదని కూటమి ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజల చేత ఆవిర్భవించిందని అన్నారు. ప్రగతి నినాదంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు, వర్షాలు ఎక్కువగా పడనున్నాయని ప్రజలందరూ జాగురుకతతో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దార్ల సుందరమ్మకు పంతగాని నరసింహ ప్రసాద్ నివాళి





రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ చిట్వేల్ మండలం నాగవరం గ్రామానికి చెందిన దార్ల సుందరమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. బుధవారం తెలుగుదేశం పార్టీ సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంటపలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వేలకు రాని అధికారులు.. ఎదురుచూపులతో ప్రజలు...!

## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు...

## అధికారుల కోసం గంటల తరబడి కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు






బద్వేల్, మేజర్‌న్యూస్: బి కోడూరు మండల పరిధిలోని రామసముద్రం సచివాలయం సిబ్బంది కార్యాలయానికి సమయపాలన పాటించక పోవడంతో అధికారుల రాక కోసం గ్రామ ప్రజలు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు గంటల తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.ఒకపక్క కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అధికారుల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి కాకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎవరు ఏమి చెప్పినా నాకేమీ అన్న రీతిలో బి కోడూరు మండలం రామసముద్రం సచివాలయం సిబ్బంది కార్యాలయ తలుపులు నిర్ణీత సమయానికి తెరవని వైనం .. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలు ఇబ్బందులు గురికాకుండా సేవలు అందించి కార్యాలయానికి సమయపాలన పాటించని అధికారులు గుర్తించి వారిపై తగు చర్యలు చెప్పాట్టలని పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మినుము పంట పరిశీలన




కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మీరాపురం, పాచికలపాడు, చదివిరాళ్ల గ్రామాల ఇనుము పంట పరిశీలించిన కె.వి.కె కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ వీరయ్య మరియు వ్యవసాయ శాఖ నుండి ఏడిఏ నరసింహారెడ్డి , మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి , గ్రామ వ్యవసాయ సహాయకులు పరిశీలించినారు. మినుము పంట లో వైరస్ తెగులు అధికంగా వ్యాప్తి చెందిందని, పంట దశను బట్టి రసం పీల్చే పురుగుల ఉధృతిని నివారించడానికి ఈవిడా క్లోక్రిడ్ 0.4 ఎంఎల్ ఒక లీటరు నీటికి మరియు13.0.45 10 జి ఆర్ ఒక లీటరు నీటికి పిచికారి చేయాలని తెలిపారు.బూడిద తెగులు ఆకు మచ్చ తెగులు ఉధృతిని బట్టి హెక్సా కేనజోల్ 2 ఎం ఎల మరియు13.0.45 ఏ10 జి ఆర్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సంబటూరు, పాచి కలపాడు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. పంట బీమా పథకం కింద డిసెంబర్ 15వ తేదీ లోపల రైతు వాటా ప్రీమియంని చెల్లించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాచికలపాడు సర్పంచ్ రామసుబ్బారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పొలుసు పురుగు నివారణ పై జాగ్రత్తలు తీసుకోవాలి : శాస్త్రవేత్త శిల్పకళ

ముద్దనూరు, మేజర్‌న్యూస్: బత్తాయి పంటలను సాగు చేసిన రైతులు, ఆ పంట లకు సోకే పొలుసు పురుగు నివారణపై జాగ్రత్తగా ఉండాలని కడప కృషి విజ్ఞాన కేంద్రం, కీటక విభాగపు శాస్త్రవేత్త శిల్పకళ ఇక్కడి రైతులకు సూచనలు ఇచ్చినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం లోని ఆకుతోట పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెం కట క్రిష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కడప కె.వి.కె.కీటక విభాగపు శాస్త్రవేత్త శిల్పకళ రైతులకు పలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా బత్తాయి తోటల్లో పోలుసు పురుగు నివారణకు గాను మొదలు దగ్గర బెరడు పైన గోనె సంచితో రుద్ది డైమిథియేట్ 2 యమ్.యల్. లేదా ఇమిడాక్లోపిడు 0.5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి బెరడు తడిచే విధముగా పిచి కారీ చేయాలని,బంక తెగులు నివారణకు గాను భోర్డో ఫేస్టు మిశ్రమాన్ని బెరడు కు పట్టిం చాలని, మంగునల్లి ఎక్కువగా ఉంటే స్పెయిరోమేసిపెన్ 0.8 యమ్.యల్ కలిపి పిచికారీ చేయాలని శాస్త్రవేత్త శిల్పకళ ఇక్కడి రైతులకు సూచనలు ఇచ్చినట్లు వ్యవసాయ అధికారి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు రభి లో సాగు చేసిన పంటలను పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని సూచించినట్లు తెలిపారు. రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు యన్.రామ సుంధర్ రెడ్డి మరియు ఆత్మ ఏటీఎం తరుణ్ కుమార్ రెడ్డి,అలాగే గ్రామ రైతులు, పాల్గొనడం జరిగిందన్నారు.

సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలకు అన్నమాచార్య విద్యార్థిని



నందలూరు మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలకు మండలంలోని శ్రీ అన్నమాచార్య అకాడమీ విద్యార్థిని ఓజస్వి గంగ ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండంట్ సమ్మెట శివ ప్రసాద్, డైరెక్టర్ మాడ పూరి హేమలత తెలిపారు. శివదర్శన నంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా వివిధ స్థాయిలలో నిర్వహిస్తున్న భగవద్గీత పోటీలలో నెగ్గుతు రాష్ట్ర స్థాయికి చేరుకున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 11న గీత జయంతి సందర్భంగా ప్రొద్దుటూరులో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ సమ్మెట ఉమా మహేష్, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# 6 నుండి రెవిన్యూ సదస్సులు

రామాపురం మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో డిసెంబర్ 6 నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రామాంజనేయులు తెలిపారు శుక్రవారం6 వ తేదీ గోపగుడిపల్లి 10తేదీ రాచపల్లి 13 నల్లగుట్టపల్లి 17 గువ్వల చెరువు సరస్వతి పల్లె 21 పొత్తకూరు పల్లె 24 కల్పనాయుని చెరువు 27 నీలకంఠరావుపేట2025 జనవరి 2 వ తేదీ బండపల్లి 4 తేదీ హసనాపురం 7తేదీ సుద్దమల్ల 8వ తేదీ చిట్లూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని రాయచోటి లక్కిరెడ్డిపల్లి రహదారిలో గత నెల 28న టీవీఎస్‌లో పోతుండగా కుమ్మర పల్లి సమీపంలోని ఉయ్యాలకుంట దగ్గర రెండు స్కూటర్లు ఢీకొన్న ఘటనలో మహబూబ్ బాషా అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వ్యక్తిని కడప రిమ్స్ కు తరలించారు అక్కడ మెరుగైన చికిత్స కై తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## వ్యాపారాల కొరకు అనువైన స్థలం చూపించండి

### - కమిషనరుకు పూలవ్యాపారుల విజ్ఞప్తి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఆక్రమణలు తొలగింపు చర్యల్లో భాగంగా తాము ఏర్పాటు చేసుకున్న పూలకొట్టులను మేమే ఖాళీ చేసుకోవడంతో ఉపాధి కోల్పోయామని,పట్టణంలో మాకు ఎక్కడైనా స్థలం కేటాయిస్తే వ్యాపారం చేసుకుని జీవనం చేసుకుంటామని పూలవ్యాపారులు బుధవారం బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పల్లవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బి.కొత్తకోట మేజర్ పంచాయతీలో రోటరీ క్లబ్ ఎదురుగా సకాలంలో పన్నులు చెల్లించి ఎటువంటి ఇబ్బంది లేకుండా పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే వారమన్నారు. అయితే నగర పంచాయతీ ఏర్పాటయిన తర్వాత రోడ్లు విస్తరణలో భాగంగా నగర పంచాయతీ అధికారు లు ఆక్రమణల తొలగింపులో భాగంగా రెండు వారాల క్రితం స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని,వారి ఆదేశాల మేరకు తాము బొంకులను ఎత్తివేశామన్నారు. కమిషనర్ సానుకూ లంగా స్పందించి వ్యాపారం చేసుకునేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు.దీంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సావిత్రి, శ్రీనివాసులు, షఫీ, రవణమ్మ, ఆదెన్న, గౌరమ్మ, వెంకటాచలపతి, లక్ష్మీదేవి,భాగ్యమ్మ,వెంకటేష్ పాల్గొన్నారు.

# ములకలచెరువు ఎస్ఐగా నరసింహుడు బాధ్యతలు స్వీకరణ



ములకల చెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు ఎస్ఐగా నరసింహుడు బుధవారం పదవి బాధ్యతలు చేపటారు. ములకలచెరువు ఎస్సైగా పనిచేస్తున్న గాయత్రి బదిలీపై మదనపల్లికి వెళ్లడంతో పిటిఎం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పని చేస్తున్న నరసింహుడు బదిలీపై ములకల చెరువు ఎస్ఐగా వచ్చాడు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్సై నరసింహుడు మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. మండలంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. అంతేకాకుండా జూదం పేకాట, కోడిపందెం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రౌడీ షీటర్లు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

## టిడిపి సభ్యత్వ నమోదు విజయవంతం చేద్దాం.



తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్. తంబళ్లపల్లె మండలం లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ముమ్మరం చేసి విజయవంతం చేద్దామని రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు చంద్ర, పార్లమెంట్ టిడిపి బిసి కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్లు తెలిపారు. బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాలు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి సూచనలతో మండలంలోని గోపిదిన్ని పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ 100 సభ్యత్వంతో ఐదు లక్షల బీమా తో పాటు సభ్యుల విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందన్నారు. తంబళ్లపల్లె మండలంలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేయడానికి సమిష్టిగా కృషి చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నేత జగదీష్, భాస్కర్, శ్రీనివాసులు, జయరాం రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ పసుపులేటి చలపతిని కలిసిన ప్రముఖ నాయకులు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిని రాష్ట్ర కాపు నాడు వైస్ ప్రెసిడెంట్ కె.ఆంజనేయ కుమార్,జనసేన జిల్లా నాయకులు అలివేలు శ్రీనివా సులు, బలిజ సంఘం నాయకులు రాయదుర్గం బండి సత్యం,బలిజ సంఘం పెద్దలు గుత్తి టిఎస్ నరసయ్య, బలిజ సంఘం నాయకులు బుధవారం బెంగళూరు రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చాలారోజుల తర్వాత పసుపులేటి చలపతిని కలుసుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలకు సేవలు అంది స్తున్న మనసున్న వ్యక్తి చలపతి అని కితాబునిచ్చారు.నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తూ అనతి కాలంలోనే ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు.ఇటువంటి స్వార్ధం లేని నాయకులు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్న పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం పసుపులేటి చల పతి మాట్లాడుతూ అభిమానంతో తనను కలవడానికి వచ్చిన కాపునాడు రాష్ట్ర నాయకులు,బలిజ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా నన్నారు. మిత్రులు,శ్రేయోభిలాషులు తనపై చూపుతున్న అభిమానం వెలకట్టలేని దని ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి



పీలేరుమేజర్ న్యూస్ గత ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు పెద్దగా తేడా లేదనే విధంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు ఉంటున్నాయి. పాఠశాలలో పనివేళలో పెంపు, 10 శాతానికి మించి ఉపాధ్యా యులు సెలవు పెట్టరాదనే ఆంక్షలు, పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల ప్రణాళిక, విద్యార్థుల వివరాలు అపార్‌లో నమోదు, ఇలా ప్రతి ఒక్క నిర్ణయము అసంబద్ధంగానే ఉంటున్నాయి. పై ఉత్తర్వులు పరిశీలించినప్పుడు ఉపాధ్యాయ సంఘ నాయకులతో గాని ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒంటెత్తు పోకడతోనిర్ణయాలు తీసుకుంటున్నారు. అవి గ్రామీణ ప్రాంతాల్లో ఆచరణకు అసాధ్యంగా ఉన్నాయి. మండలాల్లో 10 శాతం మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదని మండల విద్యాశాఖ అధికా రులు అత్యవసర సందర్భాల్లో కూడా సెలవు మంజూరు చేయడం లేదు. అనారోగ్యం బారిన పడిన వారికి సైతం సెలవులు మంజూరు చేయకపోవడం తో ఉపాధ్యాయులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఉన్నాయి కదా విద్యార్థుల అపార్ నమోదులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక అంటూ ఆదివారాలు, పండుగ దినాలు సైతం పని చేయాలంటూ ఇచ్చిన ఉత్తర్వుల పట్ల ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలనే డిమాండుతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్రమంతా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించింది. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు శివారెడ్డి, అక్రమ భాష, సుధాకర్, విశ్వనాథరెడ్డి, వేణుగోపాల్ కృష్ణమూర్తి మునిరెడ్డి అంజిరెడ్డి శ్రీనివాసులు రమణయ్య నాగసుబ్బయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చూసుకోవాలి

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం డిసెంబర్ 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మోహనకృష్ణ తెలియజేశారు ఆయన మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించి ఏ సమస్యకు సంబంధించి అయినా సరే తమకు సభలలో తెలియజేసి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు మండలంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు సదస్సులు జరుగుతాయని అన్నారు

## ఉపాధి పనులకు కూలీలను పెంచకపోతే చర్యలు

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయడానికి కూలీల సంఖ్య పెంచకపోతే క్షేత్ర సహాయకులపై చర్యలు తప్పవని ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న లో హెచ్చరించారు. బుధవారం ఎఫ్ ఏ లతో జరిగిన సమీక్షలో పంచాయతీల వారీగా కూలీల సంఖ్య, జరుగుతున్న పనులు, జరిగిన పనులు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులలో పండ్ల తోటల పెంపకం, ట్రెంచీలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం పనులపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా సోంపిట్ లు నిర్మాణాలపై శ్రద్ధ చూపాలన్నారు.వర్షం పడిన కారణంగా ఉపాధి పనులు జోరందుకోవాలని పనులపై కూలీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి పనికి వచ్చేలా చూడాలని సూచించారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, శంకర, వెంకట్రమణ, నాగార్జున మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## కన్నెమడుగు సంఘమిత్ర వివాదం.. రచ్చ..రచ్చ..!

### ఉద్రిక్తత మధ్య సంఘమిత్ర ఎంపిక నిలిపివేత

తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు సంఘమిత్ర వివాదం మరో మారు రచ్చకెక్కింది. గతంలో సంఘమిత్రగా ఎన్నికైన సృజన ను కాదని గ్రామంలోని మరో వర్గం మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు పరంపర కొనసాగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొని వివాదం రచ్చకెక్కింది. ఈ విషయమై మంగళవారం కన్నెమడుగు పంచాయతీ కార్యాలయంలో మరోమారు ఏపిఎం గంగాధర్ నేతృత్వంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన నేటి సంఘమిత్రను కొన్నాళ్లు కొనసాగించి చూడాలని సర్ది చెప్పచూసిన ప్రయోజనం లేకపోయింది. కొందరు వివో లీడర్లు వ్యతిరేకించడం తో వివాదం మొదలైంది. ఇదే సమయంలో సంఘమిత్ర వర్గం, వ్యతిరేకవర్గం నాయకులు కార్యాలయం బయట ఒకరిపై ఒకరు బహిరంగ విమర్శలు చేసుకోవడంతో అక్కడ పరిస్థితి విషమించి రచ్చ రచ్చగా మారింది. ఈ వివాదం ముందే పసికట్టిన పోలీసులు సర్ది చెప్పి చూసిన ఫలితం లేకపోయింది. విధి లేని పరిస్థితుల్లో ఏపీఎం గంగాధర్ సంఘమిత్ర నియామక ప్రక్రియను ఆపి తిరుగు ముఖం పట్టారు. ఈ సంఘమిత్ర నియామక ప్రక్రియ రాజకీయ రంగు పులుముకోవడంతో ఈ ఎన్నిక అధికారులకు తలనొప్పిగా మారింది. పట్టమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం చందాన అధికారుల పరిస్థితి తయారయ్యింది. ఈఎన్నికను ఇరు వర్గాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.ఈ ప్రక్రియలో సిసి నరసింహులు, వివో సభ్యులు పాల్గొన్నారు.

# అర్బన్ సీఐని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ నరసింహులను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడుయర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,నూరు భాష కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓ. రసూల్,ఆర్ సి డి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వెంకట సర్వోత్తమ్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ నరసింహులును వారు కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:పోరుమామిళ్ల పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన యజమాని పోల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శుభమస్తు షాపింగ్ మాల్ ను ప్రారంభించుటకు, ఆహ్వానించిన మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి ,ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఎంపీ అవినాష్ రెడ్డిని యజమాని పోల్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి సెల్ఫీలు తీసుకొనుటకు యువత ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వకమల్ల రాజగోపాల్ రెడ్డి, ఆప్కాస్ మాజీ స్టేట్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీలు సి. భాష, రాజశేఖర్ , జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు లక్ష్మి నర్సారెడ్డి, కల్లూరి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పోలిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శ్రీరాములు, మల్లేశ్వర్ రెడ్డి, రమేష్ బాబు, నారాయణరెడ్డి (బాబు), రాళ్లపల్లె నరసింహులు, రాజీవ్ భాష, కేశవరెడ్డి, సుందర్ రాంరెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, రవిచంద్ర రెడ్డి, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, పిచ్చిరెడ్డి, ఇషాక్, మనీ, గుర్రప్ప, కొండయ్య, ప్రసాద్, తులసి సురేష్,చాపాటిసాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని స్థలాన్ని రీసర్వే చేయించండి

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి, మేజర్ న్యూస్: వేంపల్లి పట్టణంలో వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం సంబందించిన కోట్లు విలువ చేసే స్థలాన్ని రీ సర్వే చేయించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి కి వచ్చిన జిల్లా దేవదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ తో కలిసి దేవస్థానం నకు సంబందించిన 416సర్వే నంబర్ లోఉన్న 70 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో నాయి బ్రాహ్మణులను నియమించి స్వామి వారి పూజా కార్యక్రమంలో ఉండేటట్లు చూడాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఎద్దులకొండ పై అసంపూర్తిగా నిలిచి పోయిన పనులు ప్రహరీ గోడ, డ్రైనేజి, రాజగోపురం వంటి పనులు పూర్తి చేయించాలనికోరినట్లు చెప్పారు. ఇందుకు అయన సానుకూలంగా స్పందిస్తూ ఇక్కడ ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం చేస్తామని చెప్పినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు శోక్కం మల్లికార్జున దేవస్థానం ఈఓ విశ్వనాధ రెడ్డి, దాసి రెడ్డి, సుధాకర్ రంగప్రసాద్ లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాశినయన మండలానికి స్పెషల్ కలెక్టర్‌ను నియమించాలి

### సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య



కాశినాయన, మేజర్‌న్యూస్ : శ్రీ అవధూత కాశినాయన మండల పరిధిలోని సావిశెట్టిపల్లె,అక్కెంగుండ్ల, ఇటుకుల్లపాడు, ఆకులనారాయణ పల్లె నాయన పల్లె రెవెన్యూ గ్రామాలలో అనర్హులు,రాజకీయ, పలుకుబడి కలిగిన వారు, ఉద్యోగులు స్థానికేతర్లు దొంగ పట్టాలు చేయించు కొన్నారు ప్రభుత్వ భూములు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తీసుకువెళ్లామని సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ దుష్టికి తీసుకువెళ్లిన వెంటనే తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐ, విఆర్వో, సర్వేయర్‌లకు మా సమక్షంలో జిల్లా రెవిన్యూ అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.. ప్రభుత్వ భూములను తప్పుడు పద్ధతిలలో అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకున్న స్థానికేతర్లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు..అయినప్పటికీ కాసినయన తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వెంకట సుబ్బయ్య భూకబ్జాదారులకు నోటీసులు ఇవ్వడంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఏ మాత్రం మండలంలో భూకబ్జాదారులపై సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. స్వయాన ఆర్టీవో గారు మండలంలోకి వచ్చి సావిశెట్టిపల్లె, అక్కెంగుండ్ల, ఇటుకుళ్లపాడు, ఆకులనారాయణ పల్లె, రెవిన్యూ గ్రామాలకు విచారించాలని ప్రత్యేక బృందాలతో ఇతర మండలాలకు చెందిన తాసిల్దార్లను నియమించిన ఇప్పటి వరకు నెల రోజులు అయినా విచారణ చేపట్టలేదన్నారు. తాసిల్దార్ ప్రభుత్వ భూములను కాపాడడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు కాశినాయన మండలానికి ప్రత్యేకంగా స్పెషల్ కలెక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. కాశినాయన మండలంలో భూకబ్జాకు గురైన ప్రభుత్వ భూములపై ప్రత్యేక కలెక్టర్ను ఏర్పాటు చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వస్తున్న సమస్యలను తాసిల్దార్ ఏ మాత్రం పనిచేయడం లేదు కాబట్టి కూటమి ప్రభుత్వం స్పెషల్ కలెక్టర్ , కమీషనర్లను నియమిస్తాం అని హామీలు ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలి అదేవిధంగా ఈ మండలానికి స్పెషల్ కలెక్టర్‌ను నియమించి భూకబ్జాదారుల భూములను రెవెన్యూ గ్రామాల వారీగా విచారించి సంబంధం లేకుండా అసైన్మెంట్ కమిటీతో సంబంధం లేకుండా పొందిన భూములను స్వాధీనం చేసుకోవాలి జిల్లా కాని జిల్లా వాసులు అనర్హు లు రాజకీయ పలుకుబడి కలిగిన వారి భూముల పైన రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ తాసిల్దారు వల్ల ఉపయోగం లేదు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే శక్తి సామర్థ్యం కూడా లేదు కాబట్టి స్పెషల్ కలెక్టర్‌ను నియమించాలి వారు కోరారు.

# మధ్యంతర బృతిని ప్రకటించి పెండింగ్ బకాయిలను చెల్లించండి

### ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి వెంటనే 30 శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలని ఎపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎపిటిఎఫ్ జోనల్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జులై 2023 నుంచే 12వ పిఆర్సీ అమలు కావాల్సివుండగా ఏడాదిన్నర గడిచినా పీఆర్సీ కమిషన్ కార్యాచరణను ప్రారంభించలేదన్నారు. పీఆర్సీ కమిషన్ చైర్మన్ రాజీనామా చెసి నాలుగు నెలలైనా నూతన కమిషన్ చైర్మన్ ను నియమించలేదన్నారు. నూతన ప్రభుత్వం ఎర్పాటై ఆరు నెలలు కావస్తున్నా ఉధ్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్బంగా హామినిచ్చిన విధంగా మధ్యంతర బృతిని ప్రకటించి వెంటనే 12 వ పిఆర్సీ కమీషనర్ ను నియమించాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను,కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెన్షనర్లకు,సిపియస్ ఉధ్యోగులకు కరువుబత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించకూడదన్నారు. బోధనకు ఆటంకం కలిగించే అనవసర యాప్ లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో చర్చించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్సి శ్రీనివాసరెడ్డి, రాష్టకౌన్సిలర్ భాస్కర్ రెడ్డి జిల్లాకార్యదర్సులు రమేష్ రెడ్డి , రాంభూపాల్ రెడ్డి, అబ్దుల్ సత్తార్, వి వి రమణారెడ్డి, సి కె శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి,నారాయణరెడ్డి, జిల్లాకౌన్సిలర్లు కృష్ణారెడ్డి , రామ్మోహన్ రెడ్డి,ఆదిశేషారెడ్డి, అన్వర్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# షోకాజు నోటీసుల జారీలో డీఈఓ వైఖరి సరికాదు

### డిఈఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నిరసన

చింతకొమ్మదిన్నె :మేజర్ న్యూస్,అపార్ పూర్తి చేయలేదనే కారణంగా జిల్లాలోని వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న 829 మంది ఉపాధ్యాయులకు కడప జిల్లా విద్యాశాఖాధికారి షోకాజ్ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ఆరోపించారు. ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కడపలోని డీఈఓ కార్యాలయం వద్ద జడి వానలో గొడుగులతో వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వివరాలను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అపార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఆమేరకు గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు విద్యార్థుల వివరాలను నమోదు చేయడం జరుగుతున్నదని, ఇప్పటికే దాదాపు 80 శాతం వివరాలను ఆన్లైన్ చేయడం జరిగిందని తెలిపారు.అయితే కొన్ని సాంకేతిక కారణాలతో మరో 20 శాతం విద్యార్థుల వివరాలను అపార్ లో నమోదు చేయాల్సి ఉందన్నారు. విద్యార్థుల జనన తేదీ పాఠశాల రికార్డులకు, విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రాలకు సరిపోకపోవడం, ఇతర జిల్లాల నుండి నుండి మరో ప్రాంతానికి వచ్చి వలస వచ్చిన విద్యార్థుల వివరాలు సక్రమంగా అందుబాటులో లేకపోవడం మూలాన అపార్ నమోదులో కొంతమేరకు జాప్యం జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, విద్యాశాఖ అధికారుల దృష్టికి సైతం తీసుకువెళ్లారని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర అధికారులు సైతం అపార్ వివరాలను ఆన్లైన్ చేయడానికి గడువు ఇచ్చారని తెలిపారు. అయితే కడప జిల్లా విద్యాశాఖ అధికారి మాత్రం అపార్ నమోదులో జాప్యం జరుగుతున్నదనే సాకుతో జిల్లా వ్యాప్తంగా వివిధ యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న 829 మంది ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహరించడం తగదన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పైన ఒత్తిడి తగ్గిస్తామని పేర్కొంటుంటే మరోపక్క జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడికి పెంచుతూ ఏకపక్షంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. కింది స్థాయిలో ఉన్న సమస్యలేంటో తెలుసుకోకుండా ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేయడం కడప జిల్లా డీఈఓ కే చెల్లిందన్నారు. మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ క్రింది స్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాల్సిన అధికారులు అందుకు భిన్నంగా ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ నోటీసులు జారీ చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం కడప జిల్లాలోనే ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేయటం విడ్డూరంగా ఉందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సి.వి.రమణ, నాయకులు బత్తుల చంద్రశేఖర్, జి.గోపీనాథ్, వై.రామ కేశవ, ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో జీతాల బాధలు

### ఏప్రిల్ నుండి జీతాలు పడలేదని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన



వేంపల్లి, మేజర్‌న్యూస్: కడప జిల్లా వ్యాప్తంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరే టర్లు, డ్రైవర్లకు గత ఏప్రిల్ మాసం నుండి ఈ మాసం వరకు జీతాలు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రొటెక్షన్ వాచర్లుకు గత ఆగష్టు నెల నుండి డిసెంబర్ వరకు జీతాలు పడలేదని చెప్తున్నారు.తాము జీతాల పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని పై అధికారుల దృష్టికి తీసుకుపోలేక తీవ్ర ఒత్తిడి తో ఉద్యోగాలు కొనసాగిస్తున్నామని వాళ్ళు వాపోతున్నారు. తమను ఆప్కోస్ లోకి తీసుకొని ఉంటే ఉద్యోగ భద్రత ఉండేదని ప్రభుత్వాలు మారుతున్న తమ కు నెల జీతాలు నెలనెలా సమస్యగానే మారిందనీ ఆవేదన చెందుతున్నారు.పై అధికారులు తమ సమస్యలను గుర్తించి నెల నెలా జీతాలు పడేలా చూడాలని వారు కోరుతున్నారు.దీని విషయమై వేంపల్లి ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బాల సుబ్రమణ్యంను వివరణ కోరగా ప్రభుత్వానికి సిఫార్సు చేశామని త్వరలో వారి అకౌంట్లో డబ్బులు పడేలా చూస్తామని తెలిపారు.

## వేంపల్లె వాసికి ఇంగ్లీష్‌లో డాక్టరేట్



వేంపల్లి, మేజర్‌న్యూస్ : వేంపల్లి పట్టణానికి చెందిన షేక్ గౌసాకు జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ, అనంతపురం, ఇంగ్లీషు సబ్జెక్టులో పి.హెచ్.డి. పట్టాను ప్రదానం చేసింది. డి.ఆర్.కె. వి. సుబ్బారెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, కర్నూల్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సి. హెచ్. బి.జాకబ్, జె.ఎన్.టి.యూ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. బి. చిత్ర పర్యవేక్షణలో యాన్ ఎంపీరికల్ స్టడీ ఆన్‌ది అడాప్షన్ అఫ్ వెబ్- బేస్డ్ టీచింగ్ ఇన్ ది సెలెక్ట్ డిగ్రీ కాలేజెస్ అఫ్ వై.ఎస్.ఆర్ అన్నమయ్య డిస్ట్రిక్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ " అను అంశం పై పరిశోధన చేసినందుకు జె. ఎన్. టి. యూ యూనివర్సిటీ, అనంతపురం, డాక్టరేట్‌ను ప్రదానం చేసింది .

## ఇంటికి చేరిన యువకుడు నాగార్జున



కడప సిటి, మేజర్‌న్యూస్: గున్నికుట్ల గ్రామం, అన్నమయ్య జిల్లా నివాసి మానసిక వికలాం గుడు నాగార్జున అనే యువకుడు 9 సంవత్సరాల తరువాత ఇళ్లు చేరాడు గతంలో గ్రామం లో అందరిని కొట్టేవాడు. అతనిని 21 నెలల క్రిందట వైజాక్ లోని ప్రభుత్వ మెంటల్ హాస్పిటల్ చేర్చటం జరిగినది. డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ట్రీట్మెంట్ ఇవ్వగా నాగార్జున కోలుకొని ప్రస్తుతం పూర్తి ఆరోగ్యవంతుడు అయినాడు. వైజాక్ నుంచి బస్సు లో కడపకు వచ్చిన నాగార్జునను మనోబంధు ఫౌండేషన్ అంబులెన్సు కన్వీనర్, బిసిఎల్డిఎస్ , కడప జిల్లా ప్రెసిడెంట్ ఆదరణ షెల్టర్ నిర్వాహకుడు విజయ బాబు చదిపిరాళ్ల మనోబంధు ఫౌండేషన్ సూపెర్వైజర్ బాల సురేష్ లతో కలిసి గున్నికుట్ల గ్రామం, అన్నమయ్య జిల్లా లోని నాగార్జున నివాసములో అతని వదిన బంధువులకు అప్పగించటం జరిగింది . బంధువులు గ్రామం లోని పెద్దలు అతనిని పరామర్శించి మనోబంధు ఫౌండేషన్ రామకృష్ణం రాజుకు, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డికి, ఇంటికి చేర్చిన విజయ బాబు బాల సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పుష్ప-2 టికెట్ల పెంపుదల అభిమానులు, ప్రజలపై భారం

### రహమతుల్లా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్

వేంపల్లి, మేజర్‌న్యూస్: రేపు విడుదలవుతున్న పుష్ప2 సినిమాపై టికెట్ ఎనిమిది వందల రూపాయలు అనే అంశం రాష్ట్రంలో పెద్ద దుమారమే రేపుతుంది అయితే ఇదే అంశంపై వేంపల్లిలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా జిల్లా కో- కన్వీనర్ దాదా పీర్ స్పందిస్తూ ఏ హీరో అయినా ఏ డైరెక్టర్ అయినా ఇటు ఫ్యాన్స్ నైనా అటు సామాన్య ప్రజలకైనా వినోదాన్ని అందించే అంశంలో హీరోలు అనుకుని చెప్పుకునే హీరోలు వీలనిజం ప్రదర్శించి ప్రజల నుంచి అతిగా డబ్బులు వసూలు రాబట్టడం నిజజీవితంలో విలన్ గా మారడం దుర్మార్గం అన్నారు హంగు ఆర్భాటాలు రాజభోగాలు అనుభవిస్తూ మీపై అభిమానంతో రాత్రి అనక పగలనగా బ్యానర్లు కట్టి ఎనలేని అభిమానం కురిపిస్తున్న ఫ్యాన్స్ పై ఈ రకమైన దోపిడీ అమానుషం అన్నారు ఏ హీరో అభిమాని అయిన గమనించాల్సింది. ఒకటే తొలి రోజు సినిమా చూసిన అదే సినిమా నెల తర్వాత చూసినా కూడా అదే సినిమా అనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహిస్తే ఇలాంటి నిలువు దోపిడీని నివారించుకోవచ్చు మీరు అభిమానించే హీరో పైన మీ సమయం మీ డబ్బులు వెచ్చిస్తున్నారంటే నిజమైన హీరోలు మీరా లేక మీరు అభిమానించే హీరోనా ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి అంటూ రహంతుల్లా అభిమానులను సామాన్య ప్రజలను సూచించారు ఇలాంటి చర్యల పైన ప్రభుత్వం కూడా స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని ఆమ్‌ఆద్మీపార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరు బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై చిరంజీవి బదిలీని ఆపాలి : సిపిఎం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల ఎస్ఐ చిరంజీవి బదిలీని వెంటనే నిలిపివేయాలని సీపీఎం మండల కార్యదర్శి ప్రవీణ్ పేర్కొన్నారు. పనిచేసిన అతి తక్కువ సమయంలోనే ప్రజల మన్ననలను ఆయన పొందారన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. మైదుకూరు నుంచి కలసపాడుకు బదిలీపై వస్తున్న ఎస్ఐ మద్దిలేటి పైన అనేక రకాల ఆరోపణలు ఉన్నాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురవయ్య సుదర్శనం నాగవల్లి పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు



ములకలచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని బురకాయలకోట పంచాయతీ లో బుధవారము రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు గుత్తికొండ త్యాగరాజు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రాజు, సుబ్బిరెడ్డి, మారప్ప, శ్రీనివాసులు, మద్దిరెడ్డి, రాజు, రిజ్వాన్ భాషా, తదితరులు పాల్గొన్నారు

# ఏపిజీబీ ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు



కడప సిటి, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాల యాన్ని కడపలో కొనసా గించాలని అమరావతికి తరలింపు ఆపాల ని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా డి.ఎం.ఓబులేసు యాదవ్ మాట్లాడు తూ రాయలసీమ ప్రాంతం అన్ని విధా లుగా వెనకబడి ఉందని ఈ తరుణం లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలో ఉండటం కారణం ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని వారన్నారులో ఇతర బ్యాంకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ విలీనం చేసి రాష్ట్రస్థాయి బ్యాంకింగ్ గా చేయడానికి స్వాగతిస్తోంద న్నారు.కానీ రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగం ప్రజల ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని ప్రధాన కార్యాలయాన్ని కడపలో ఉంచేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాంప్రదాయం ప్రకారం చూసినా, ఆర్థిక శాఖ మార్గదర్శకాల్లో తొలి ప్రాధాన్యత ప్రకారం చూసినా ఏపీజీబీ రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడమే సరైందన్నారు. వ్యాపారం, టెక్నాలజీ, ఆర్బీఐ అనుమతించిన చెస్ట్ సౌకర్యం, సొంత భవనాలు, ప్రజా భవనాలు విలీనం అవుతున్న సప్తగిరి, చైతన్య గోదావరి, ఏపీ వికాస్ బ్యాంక్ కంటే మిన్నగా కడపలోని ఏపీజీబీకే ఉన్నాయన్నారు.నూతన రాష్ట్రస్థాయి ఏపీజీబీ పాలసీ, రుణ పరపతి విధానం, చిన్న పరిశ్రమలకు అందించే తోడ్పాటు, వృత్తి దారులకు, వ్యాపార వర్గాలకు అందించే తోడ్పాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాయలసీమ లాంటి వెనకబడిన ప్రాంతాల్లో ఏపీజీబీ ప్రధాన కార్యాలయం ఉంటేనే ఆ పద్ధతి కొనసాగుతుందన్నారు.కాబట్టి ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం విలీనం తర్వాత ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడప లోనే కొనసాగించాలని, అమరావతికి తరలించ వద్దని డిమాండ్ చేశారు

# అశ్వ-2025 కల్చరల్ పెస్ట్ గోడపత్రికలు ఆవిష్కరణ



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మదనపల్లె నందు అశ్వ 2025 - జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్లను మరియు ప్రమోషనల్ రీల్ ను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఆవిష్కరించారు.ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్,కల్చరల్ మరియు స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని,2025 సంవత్సరము ఫిబ్రవరి 21 మరియు 22వ తేదీలలో రెండు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఇందులో జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్, డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, వివరాలు కళాశాల అశ్వవెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. అశ్వ2కె.ఇన్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మిట్స్.ఎసి.ఇన్ నందు పొందుపరిచామని ఆయన అన్నారు. ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని,డిసెంబర్ 06 అనగా శుక్రవారము నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని,ఈసారి కూడా సినీ తారలు పాల్గొంటారని ఆయన అన్నారు.ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసి డెంట్ ద్వారకానాథ్ కళాశాల అశ్వ -2025 కన్వీనర్ వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా,కో-కన్వీనర్ ప్రదీప్ కుమార్ స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు జగన్ మోహన్ రెడ్డి, సుశాంత్, పవన్,వంశీధర్ రెడ్డి,హారిక మరియు హర్షితలు పాల్గొన్నారు.